


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 302 | గురువారం 12 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 302 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 THURSDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00




3వ పేజీలో

## పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

**జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం**

**హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం**

**హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు**

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు.ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు. "పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం. పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని ఎదుర్కొన్నాం. దేశంలో ఎవరైనా అతిక్రమించి వ్యవహరిస్తే

## సమష్టిగా పని చేద్దాం : పవన్ కల్యాణ్

**-జిల్లా కలెక్టర్లతో సమావేశం : హాజరైన పవన్ కల్యాణ్**

**-గత ప్రభుత్వం వల్ల వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వ్యాఖ్యలు**

**-ప్రజల కోసమే కూటమిగా ఏర్పడ్డామని వెల్లడి**

అమరావతి: జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగించారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఏ స్థాయికి వెళ్లాయంటే... అన్ని వ్యవస్థల మూలాలు కదిలిపోయాయని వివరించారు. వీటిని సరిదిద్దుకోవడానికి, తాము అన్ని విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా ముం దుకు కదిలామని పవన్ వివరించారు. "మేం కలిసికట్టుగా కదం తొక్కామంటే అందుకు కారణం...



3వ పేజీలో

ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసమే. ప్రజలకు ఇబ్బందులు కలగకూడదు..అనే కారణంతో మేం పొత్తు కుదుర్చుకుని కూటమిగా ఏర్పడ్డాం. నేను పలు శాఖలపై సమీక్ష చేస్తే... ఏదీ కూడా నియయావళి ప్రకారం ఉన్నట్టు కనిపించడంలేదు. చాలా అం శాలు రూల్ బుక్ కు వ్యతిరేకంగా ఉన్నా యి. అనేక ఆర్థిక అక్రమాలు నా దృష్టికి వచ్చాయి. ప్రజలు మా నుంచి చాలా ఆశిస్తున్నారు. మేం రాజకీయ నాయ కులం ఏది మాట్లాడినా, క్షేత్రస్థా యిలో ప్రజలకు చేరువ చేయగలిగేది మీరే (కలెక్టర్లు). .గత ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు పెట్టిందో

## మాజీ మంత్రి పేర్ని నాని భార్యపై కేసు నమోదు... కారణమిదే!



అమరావతి: రేషన్ బియ్యం అక్రమాల నేపథ్యంలో వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధపై కేసు నమోదైంది. పౌరసరఫరాల శాఖ అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాన్ని తన భార్య జయసుధ పేరుపై గిడ్డంగిని నిర్మించారు. ఆ తర్వాత దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. అయితే, ఇటీవల ఆ గిడ్డంగిని తనిఖీ చేసిన అధికారులు పీడీఎఫ్ బియ్యం నిల్వల్లో తేడా ఉండడం గుర్తించారు. ఏకంగా 185 టన్నుల బియ్యం మాయమైనట్లు తేలింది. అయితే, వేబ్రిడ్జి సరిగా పనిచేయడం లేదని పేర్ని నాని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు పేర్ని నాని అర్ధాంగి జయసుధపై కేసు నమోదు చేశారు.

## చంద్రబాబు కాబట్టి సరిపోయింది!: పయ్యావుల



3వ పేజీలో

అమరావతి: ఏపీ ప్రభుత్వం ఇవాళ జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగిస్తూ... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడానికి,

## మంత్రి లోకేశ్‌ను మెచ్చుకున్న ఏపీ సీఎం చంద్రబాబు




అమరావతి : ప్రయత్నాలు మొదలు పెట్టిన వెంటనే ఫలితాలు రావని, నిరంతర ప్రయత్నాలతోనే ఫలితాలను రాబట్టుకోవచ్చని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ నిరంతర ప్రయత్నం, కృషి వల్లే గూగుల్ కంపెనీతో ఎంవోయూ కుదిరిందని వివరించారు. ఈమేరకు ఏపీ సచివాల యంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు మెచ్చుకున్నారు. గూగుల్ కంపెనీ ఏర్పాటుకు కుదిరిన ఎంవోయూతో విశాఖలో అభివృద్ధి మరింత ఊపందుకు ంటుందని చెప్పారు. ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలు ఉంటాయని చెప్పారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వ లక్షణం అని అన్నారు. హార్డ్ వర్క్ ముఖ్యం కాదు... స్మార్ట్ వర్క్ కావాలని చెప్పారు. ప్రజాచైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రభుత్వ విధానాలతోనే రాష్ట్రానికి పెట్టుబడులు**

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పారిశ్రామిక పాలసీలతో ఆంధ్రప్రదేశ్ లో బిజినెస్ ఫ్రెండ్లీ వాతావరణం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇది దేశవిదేశాలకు చెందిన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని వివరించారు. కొత్త ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందని తెలిపారు. గూగుల్ కంపెనీతో ఎంవోయూ సందర్భంగా ఆ కంపెనీ ప్రతినిధులతో అమరావతిలో భేటీ అయినట్లు సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.వైస్ ప్రెసిడెంట్ బికాశ్ కోలీ నేతృత్వంలో గూగుల్ ప్రతినిధి బృందం తనను కలిసిందన్నారు. భారత్ లో వ్యాపార విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను వారు తనకు వివరించారని, దేశంలోని వివిధ రాష్ట్రాలను కాదని ఏపీతో గూగుల్ ఒప్పందం కుదుర్చోవడం గర్వంగా ఉందని చెప్పారు. గ్లోబల్ టెక్నాలజీ లీడర్ గూగుల్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



అమరావతి : హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అప్పట్లో 5 వేల ఎకరాల భూసే కరణ అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ఆయన దార్శని కత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్య మైం దన్నారు. దేశాభివృద్ధిని నడి పించేది ఐటీ రంగమే అని చంద్ర బాబు ఇప్పటికీ నమ్ముతారన్నా రు. శంషాబాద్ లోని నోవాటెల్‌లో ఎయిర్ పోర్ట్ ప్రిడి క్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారం భోత్సవ ంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా మాట్లా డుతూ... విమానాశ్రయాల నిర్వహ ణలో సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 24 విమానాశ్ర యాల్లో డిజియాత్ర టెక్నాలజీని వాడుతున్నామన్నారు. డేటా ఎనలిటిక్స్‌ను ఉపయోగించి మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. విమా నాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదన్నారు. విమా నాశ్రయం ఉపాధి మార్గం... సాంస్కృతిక కేంద్రం కూడా అన్నారు. ప్రపం చమంతా ఇప్పు డు భారత్ వైపు చూ స్తోందన్నారు. వరంగల్, భోగాపురం ఎయిర్ పోర్టులను పూర్తి చేయాల్సి ఉందన్నారు. భోగాపురం విమా నాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవు తుందన్నారు. మరో ఐదేళ్లలో 50 వి మానాశ్రయాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

## అందరూ వాళ్ల మనుషులే... మరి బియ్యం ఎలా వస్తున్నాయి?: జగన్

**ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం**

**కాకినాడ పోర్టు-బియ్యం అంశంపై వ్యాఖ్యలు**

**పయ్యావుల వియ్యంకుడు బియ్యం ఎగుమతిలో నెంబర్ అని వెల్లడి**

అమరావతి: కాకినాడ పోర్ట్ నుంచి రేషన్ బియ్యం స్మగ్లింగ్ జరుగుతోందని, దీనికి మూలాలు వైసీపీ ప్రభుత్వ హయాంలోనే మొదలయ్యాయని కూటమి నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం వాళ్లదే, మంత్రులు వాళ్లే, అధికారులు వాళ్ల మనుషులే, వాళ్లే చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకున్నారు, పోర్టులో కస్టమ్స్ సిబ్బంది వాళ్ల మనుషులే, భద్రతా సిబ్బంది కూడా వాళ్ల మనుషులే... అయినప్పటికీ బియ్యం తరలిపోతున్నాయంటే ఎవరు కారణం? ఆరు నెలలుగా కూటమి పాలన జరుగుతున్నా చెక్ పోస్టులు దాటుకుని మరీ బియ్యం వస్తున్నాయంటే దీని వెనుక ఎవరున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడు బియ్యం ఎక్స్ పోర్ట్ లో నెంబర్ వన్ గా ఉన్నా రు... ఇటీవల పోర్టులో డిప్యూటీ సీఎం తనిఖీలు చేశారం టున్నా రు... కానీ పయ్యావుల వియ్య ంకుడు ఎగుమ తులు చేస్తున్న ఆ షిప్ ను మాత్రం తనిఖీ చేయ లేదు అంటూ జగన్ ఆరోపి ంచారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ ఇవాళ తాడేపల్లిలో సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావే శంలోనే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.



# ఎడిటోరియల్

## అసద్ పతనం వెనుక..!

పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పై జిహాదిస్టులు తిరుగుబాటు చేసి పదవీచ్యుతుణ్ణి గావించడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. చమురు సంపన్నమైన ఈ ప్రాంతంలో రష్యా, ఇరాన్ పలుకుబడిని దెబ్బతీసి, తన ఆధిపత్యానికి ఎదురు లేకుండా చూసుకోవాలన్న అమెరికా దుష్ట పన్నాగంలో భాగమే సిరియాలో అసద్‌పై తిరుగుబాటు. ఇంతకుముందు అరబ్ ప్రపంచంలో రంగు విప్లవాలను అమెరికా ఎలా ప్రోత్సహించినదీ చూశాం. సిరియాలో అసద్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు గత దశాబ్దన్నర కాలంగా అమెరికా కుట్రలు పన్నుతూనే ఉంది. ఉగ్రవాదంపై పోరాడుతున్నట్లు బయటకు పోజు పెట్టే అమెరికా, ఇతర పశ్చిమ దేశాల కపట వైఖరి సిరియాలో మరోసారి బట్టబయలైంది. అసద్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అల్‌ఖైదా మూలాలున్న జిహాదిస్టు గ్రూపులకు సామ్రాజ్యవాద దేశాలు అధునాతన ఆయుధాలు, డబ్బు ఇచ్చి ఎలా ఎగదోసిందీ అందరికీ ఎరుకే. సిరియాలో అసద్ నిష్క్రమణ వెనుక ప్రాంతీయ, అంతర్జాతీయ శక్తుల పాత్ర తక్కువేమీ లేదు. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) అధినేత అబూ అహ్మద్ అల్ జొలాని అమెరికా కస్టడీలో అయిదేళ్లు ఉండి 2011లో సిరియాలో తలెత్తిన తిరుగుబాటుకు ముందు విడుదలయ్యాడు. ఆ తిరుగుబాటును లేవనెత్తడంలో జొలానీ పాత్ర ఉంది. హెచ్‌టిఎస్, ఫ్రీ సిరియన్ ఆర్మీ, స్థానిక తీవ్రవాద గ్రూపులను అన్నిటినీ కలుపుకుని సిరియన్ నేషనల్ అలయెన్స్ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసద్ ప్రభుత్వాన్ని కూల్చడమే ఏకైక ఎజెండాగా సిరియాలో అలజడి సృష్టించాడు. పదకొండు రోజుల క్రితం ఇడ్లిబ్‌లో మొదలైన తిరుగుబాటు అలెప్పో, హామ్ పట్టణాలను ఒక్కొక్కదానిని వశపరచుకుంటూ రాజధాని డమాస్కస్‌ను శనివారం రాత్రి ముట్టడించడంతో పారాకాష్టకు చేరింది. పరిస్థితి తీవ్రతను గమనించిన అధ్యక్షుడు అసద్ హింసను నివారించేందుకు శాంతియుతంగా అధికార బదలాయింపునకు వీలుగా దేశం వీడి కుటుంబంతో సహా రష్యాకు వెళ్లిపోయారు. సిరియా ప్రధాని జలీల్ అధికార మార్పిడిలో తిరుగుబాటు దారులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించడంతో రాజ్యాధికారం ఇప్పుడు జిహాదిస్టుల చేతుల్లోకి వచ్చింది. సిరియాపై ఆధిపత్యం కోసం విభిన్న గ్రూపుల మధ్య విభేదాలు ఎటువంటి మలుపు తీసుకుంటాయో చెప్పలేం. ఇంతలోనే సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ భీకర దాడులు ప్రారంభించింది. 1967లో యుద్ధం తరువాత కుదిరిన ఒప్పందం ప్రకారం ఏర్పాటైన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌లోకి ఇజ్రాయిల్ చొరబడడంపై అరబ్ లీగ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇజ్రాయిల్ దురాక్రమణను ఆపాలని ముక్త కంఠంతో అవి డిమాండ్ చేస్తున్నా అమెరికా, వాటి మిత్ర పక్షాలు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. అసద్ పతనం తరువాత అమెరికా తదుపరి లక్ష్యం ఇరానేనని వార్తలొస్తున్నాయి. సిరియా పరిణామం తరువాత ఈ ప్రాంత రాజకీయ భౌగోళిక స్వరూపంలో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశముంది. తిరోగామి శక్తుల చేతుల్లో సిరియా భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న భయాందోళనలు సర్వత్రా నెలకొన్నాయి. 1970లో అధికారంలోకి వచ్చిన హాఫీజ్ అల్ అసద్‌ను ఆధునిక సిరియా నిర్మాతగా పేర్కొంటారు. ఆయన వారసుడిగా 2000లో పగ్గాలు చేపట్టిన తనయుడు బషర్ అల్ అసద్ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేశారు. అయితే, పశ్చిమ దేశాల ఆంక్షలు, అంతర్యుద్ధం వల్ల ఆర్థిక వ్యవస్థ చితికిపోయింది. సుమారు కోటీ 20 లక్షల మంది వలసపోయారు. ఇడ్లిబ్ ప్రావిన్స్‌లోనే సుమారు 20 లక్షల మంది శరణార్థులుగా రోజులు నెట్టుకొస్తున్నారు. తీవ్రవాద సంస్థ అల్‌ఖైదాకు ఒకనాటి శాఖ అయిన హెచ్‌టిఎస్ లక్ష్యం సిరియాను ఇస్లామిక్ రాజ్యంగా మార్చడమే. సున్నీలు, షియాలు, క్రైస్తవులు, అలవిలు, డ్రూజ్‌లు తదితర మతాల ప్రజలు సహజీవనం చేసే ప్రాంతాన్ని లౌకిక రాజ్యంగా తీర్చిదిద్దడంలో అసద్ నేతృత్వంలోని బాత్ పార్టీ విశేషమైన కృషి చేసింది. శాంతి, సౌభాగ్యం, ప్రజాస్వామ్యం, విభిన్న సంస్కృతులు, జాతులు, మతాలతో కూడిన వైవిధ్యాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగడం నేడు సిరియా ముందున్న అతి పెద్ద కర్తవ్యం. ఇందుకోసం సిరియాలోని లౌకిక, ప్రజాతంత్ర శక్తులు సాగించే పోరాటానికి అంతర్జాతీయ కార్మిక వర్గం బాసటగా నిలవాలి. ఈ పోరాటంలో అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా భారత్ సిరియా ప్రజల పక్షాన గట్టిగా నిలబడాలి.

# శ్రీదేవి భూదేవి సమేతంగా కొలువుదీరిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి....

### గోవింద నామస్మరణలతో మారుమోగిన నూతన ఆలయం : ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమం చేపట్టిన భక్తులు





రామసముద్రం.డిసెంబర్ 11 రాయల్ జర్నలిజం .మండలం ఉలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుంది. బుధవారం వేకువజామున వేద పండితులు శ్రీదేవి భూదేవి సమ్మేయతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని కొలువు తెచ్చారు.తొలుత కళశారాధన నేత్ర నిమ్మీలనం మూర్తి హోమం, కలశ హోమం, ప్రాణ ప్రతిష్ట, పంచామృత అభిషేకం, కుంబాభిషేకం, అలంకారం, చతుర్వేద సేవ,మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు.అనంతరం నరసాపురం గ్రామస్తులకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అంటే ఎంతో భక్తిగా పూజిస్తారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమ్మేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట జరగడం ఆ స్వామివారిని చూసేందుకు మండల నలమూలాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు.నరసాపురం గ్రామం మొత్తం బంధువులతో కళకళలాడింది,బెంగళూరు నుంచి బంధువులు మిత్రులు స్వామివారి విగ్రహ ప్రతిష్ట కోసం భారీగా తరలి వచ్చారు. గ్రామస్తులు కలిశాలతో గ్రామం మొత్తం మేళతాళాలతో వేదమంత్రాలతో ఊరేగించారు. వారు మాట్లాడుతూ ఈరోజు నుంచి 41 రోజు ప్రతి రోజు స్వామివారికి పంచామృత అభిషేకాలు స్వామివారి దర్శన భాగ్యం ప్రతిరోజు ఉంటుందని తెలిపారు. ఆలయం వద్ద గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన గోదావరి వేవ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్



రాజమహేంద్రవరం: గోదావరి వేవ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ను టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్ ప్రారంభించారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో నిరుద్యోగులకు సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రోజు రోజుకి పెరిగిపోతున్న ఇంజనీరింగ్ స్టూడెంట్ కి భవిష్యత్తులో కొత్త కోర్సులు నేర్చుకోవడానికి ఇన్స్టిట్యూట్ లో తగిన శిక్షణ ఇస్తారని ఆయన పేర్కొన్నారు. సంస్థ సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ చంద్ కాకర మాట్లాడుతూ గోదావరి వేవ్ టెక్నాలజీస్ సాఫ్ట్వేర్ కంపెనీ మరియు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అని, ప్రస్తుత యువత సాఫ్ట్వేర్ లో తమ భవిష్యత్తును కోరుకుంటున్నారని, అందుకు అనుకూలంగా మా ఇన్స్టిట్యూట్లో ఉత్తమమైన శిక్షణ ఇస్తామని, నాణ్యమైన శిక్షణలో ఉత్తమమైన ట్రైనర్స్ ఉన్నారని సీఈఓ రాజీవ్ చంద్ అన్నారు. సాఫ్ట్వేర్ లో వస్తున్న కొత్త కొత్త కోర్సులను తమ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ అందుబాటులో ఉంచుతామని సీఈఓ అన్నారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సోము వీర్రాజు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యుడు బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వాసిరెడ్డి బాబి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం లో పండిన ఉత్పలుల స్టాల్‌ను ప్రారంభించిన డాక్టర్ శ్వేత



రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 11: రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈరోజు రైతు సాధికారత సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం లో ఎరువులు కషాయాలు తో పండించిన కూరగాయలు ఈరోజు స్టాల్ రూపంలో రైతులకు ప్రజలకు మార్కెటింగ్ మరియు అవగాహన కలిగిస్తూ డాక్టర్ శ్వేత చేతులమీదుగా ఈ స్టాల్ ప్రారంభించడం జరిగింది మండలంలో పనిచేసే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్ ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రారంభించడం జరిగింది ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను కూరగాయలను ఉపయోగించడం వల్ల వచ్చే లాభాలను కెమికల్స్ వల్ల వచ్చే రోగాలను వివరంగా డాక్టర్ శ్వేత వివరించడం జరిగింది అలాగే కొంతమంది రైతులు కూరగాయలు తీసుకెళ్లడం జరిగింది అలాగే మార్కెట్ టీం మాస్టర్ దేవరాజులు మాట్లాడుతూ ఈ ప్రకృతి వ్యవసాయంలో పండించే పంటలు కూరగాయలు తినడం వల్ల మంచి ఆరోగ్యము రోగాల నుంచి చాలావరకు తగ్గించవచ్చు ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఇప్పుడు పండుతున్న కూరగాయలు పంటలన్నీ కలుషితం ఎక్కువగా రోగాలు వస్తున్నాయని నాచురల్ ఫామ్ ముఖ్య ఉద్దేశం కెమికల్స్ లేకుండా పూర్వము ఎరువులు కషాయాలు న్యాచురల్ పద్ధతిలో పండించుకుంటున్నాము అదేవిధంగా పంటలు పండించుకోవాలని ప్రజల్లోకి తీసుకెళ్ల అవగాహన కలిగిస్తున్నాము గవర్నమెంట్ వారు ప్రతి ఆఫీసులో స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేస్తున్నాము రైతు బజార్ లో కూడా ఏర్పాటు చేస్తున్నాము మా సిబ్బంది పండించిన ప్రకృతి వ్యవసాయ కూరగాయలు పంటలు ప్రజలకు అవగాహన కలిగిస్తూ మార్కెట్ చేస్తున్నాము ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారి ఆధ్వర్యంలో..



రాయల్ జర్నలిజం ఒంటిమిట్ట డిసెంబర్ 11: ఊజఙజ బ్యాంక్ సిద్ధవటం పరిధిలోగల ఒంటిమిట్ట పోక్స్ ఒంటిమిట్ట సెంటర్ నందు శ్రీ ఉమామహేశ్వరి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ వారు బ్యాంకు నందు గల వివిధ పథకాల గురించి కళాజాత పరిస్థితుల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన మరియు బ్యాంకు డిపాజిట్ వ్యవసాయ రుణాలు పాడుపు సంఘాల రుణాలు అకౌంట్స్ డిజిటల్ లావాదేవీలు మొబైల్ బ్యాంకింగ్ రూపే కార్డు సౌకర్యం వివిధ పథకాల పైన కళాజాత బృందం వారు మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్స్ ద్వారా గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. కడప జిల్లా సహకార బ్యాంకు సిద్ధవటం మేనేజర్ మేడం గారు. ఫ్రూషాంజ. సీఈఓ గారు బ్యాంకు సిబ్బంది శ్రీ ఉమామహేశ్వరి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఊలపాడు నీటి సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల



రామసముద్రం.డిసెంబర్ 11 రాయల్ జర్నలిజం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రామసముద్రము మండలము లోని ఊలపాడు చెరువుకట్టు యుప నెంబర్869కు సంబంధించి, వాటర్ యూజర్ అసోసియేషన్ ఎలక్షన్ నోటిఫికేషన్ ను బుధవారం ఉదయం ఎలక్షన్ ఆఫీసర్ గా నియమించిన ఎంపిడిఓ, భానుప్రసాద్ , ఏఈ ఇరిగేషన్ శ్రీధర్ , అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఏపీ ఓ గౌరీ శంకర్ గారు, ఎలక్షన్ సిబ్బంది గా వున్న ఈ ఏ కిరణ్, షర్మిల మహిళా పోలీసు, వి ఆర్ఓ సచివాలయం సిబ్బంది ఎలక్షన్ జరిగే ప్రదేశము స్కూల్ గ్రామ సచివాలయం వూలపాడు నందు, తహసీల్దార్ కార్యాలయం నందు నోటిఫికేషన్ ప్రచురణలో పాల్గొన్నారు .ఈఎన్నికలకు సజావుగా జరగడానికి ఆయకట్టు దారులుఅందరూ కూడా సహకరించాలని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలియజేసారు. ఈకార్యక్రమంలో భానుప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# భూ వివాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందిద్దాం

**బుధవారం తొలిరోజు 34 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ**

**278 దరఖాస్తులు స్వీకరించగా, 26 దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కారం- జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి**

ఏలూరు, రాయల్ జర్నలిజం డిసెంబర్, 11 : భూ వివాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించడానికి రెవిన్యూ సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి చెప్పారు. ఏలూరు జిల్లాలో భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'మీ భూమి... మీ హక్కు' పేరుతో తొలిరోజు బుధవారం ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సుల నిర్వహణపై జేసీ వివరాలు తెలియజేసారు. జిల్లాలో మొత్తం 664 రెవిన్యూ గ్రామాలుండగా తొలిరోజు బుధవారం 34 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఏలూరు డివిజన్ లో 254 రెవిన్యూ గ్రామాలు ఉండగా వాటిలో 14 గ్రామాలలోను , జంగారెడ్డిగూడెంలో 266 రెవిన్యూ గ్రామాలు ఉండగా 14 గ్రామాలలోను , నూజివీడు



డివిజన్ లో గ్రామాలు ఉండగా వాటిలో 6 గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. తొలిరోజు మొత్తం 278 దరఖాస్తులు అందాయని, వాటిలో 26 దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సుల లో అందిన విజ్ఞప్తులను 45 రోజులలోగా పరిష్కరించడం జరుగుతుం దన్నారు. రెవిన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతీ మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. జిల్లా అధికారితో పాటు, సంబంధిత తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది, ఇతర శాఖ అధికారులు సదస్సులకు హాజరై అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు రెవిన్యూ సదస్సులలో పాల్గొని తమ భూములకు సంబంధించిన సమస్యలను రెవిన్యూ సదస్సులలో తెలియజేసి పరిష్కారం పొందాలని, రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జేసీ ధాత్రిరెడ్డి విజ్ఞప్తి చేశారు. .

# ఏపీలో గడిచిన ఐదేళ్లలో 8,30,986 మంది రైతులకు శిక్షణ



దిల్లీ/ ఏలూరు, రాయల్ జర్నలిజండిసెంబర్ 11: గత ఐదేళ్లలో 8,30,986 మంది ఏపీకి చెందిన రైతులకు శిక్షణ ఇచ్చామని, 2 వేల నూతన వంగడాలను ఆవిష్కరించామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులు భగీరత్ చౌదరి, రామ్ నాథ్ ఠాగూర్ ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో బుధవారం అడిగిన ప్రశ్నలకు మంత్రులు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఐదేళ్లలో దేశంలోని రైతులకు నైపుణ్యాలు మెరుగు పరచడానికి అమలు చేస్తున్న పథకాలు, రైతులు, ముఖ్యంగా మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చు చేశారని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్ నాథ్ ఠాగూర్ బదులిస్తూ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ కేంద్ర ప్రాయోజిత పథకాన్ని వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని, అత్యాధునిక సాంకేతికత పట్ల అవగాహన కల్పించడానికి ఏపీలో మొత్తం 26 జిల్లాలతో సహా దేశంలోని 28 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 739 జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ఐదేళ్లలో ఆత్మ పథకం ద్వారా 5,74,817 మంది రైతులకు శిక్షణ నిమిత్తం రూ.41.61 కోట్లు ఖర్చు చేశామని, కిసాన్ వికాస్ కేంద్రాల ద్వారా 2,35,514 ముందు రైతులకు శిక్షణ ఇచ్చేందుకు రూ.701.82 కోట్లు ఖర్చు చేశామని, స్కిల్ ట్రైనింగ్ ఆఫ్ రూరల్ యూత్ పథకం ద్వారా 2,317 మందికి, ఎస్ఎమ్ఏఎం పథకం ద్వారా 11,043 మంది, ఆర్కేవివై పథకం ద్వారా 165 మంది, స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా 686 మంది, పిఎంకేవివై ద్వారా 4,517 మందికి, కృషి శక్తి పథకం ద్వారా 1927 మంది చొప్పున ఏపీలో మొత్తం 8,30,986 మంది రైతులు శిక్షణ పొందారని, ఎన్ఆర్ఎల్ఎం పథకం ద్వారా 97 డ్రోన్లు అందజేసినట్లు మంత్రి తెలిపారు.భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఏడు రోజుల స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ అమలు చేస్తుందని, 2014-15లో "వ్యవసాయ యాంత్రీకరణపై ఉప మిషన్" పేరిట రూపొందించిన ప్రత్యేక పథకం ద్వారా దేశంలోని నాలుగు ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్, టెస్టింగ్, ఇన్స్టిట్యూట్స్ నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తున్నాయని, వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన అమలు చేస్తున్నట్లు మంత్రి బదులిచ్చారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ కింద ఉద్యాన విభాగం యొక్క సమగ్ర వృద్ధికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సమగ్ర ప్రయోజిత పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, జూలై 2015లో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను ప్రారంభించిందని, దీని కింద ణూడఖీఔ ఆమోదించబడిన అర్హత ప్రకారం గ్రామీణ యువత మరియు రైతులకు కనీసం 200 గంటల వ్యవధి గల నైపుణ్య శిక్షణా కోర్సులను నిర్వహిస్తోందని, వ్యవసాయం, అనుబంధ రంగాలలో అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేపట్టే కార్యక్రమాలను ఋూహీూ నుంచి ఉపసంహరించినట్లు మంత్రి తెలిపారు.నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద వ్యవసాయం, అనుబంధ రంగాల కింద మహిళలు, యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోందని, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద డ్రోన్ అప్లికేషన్‌లపై స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే నూతన వంగడాల అభివృద్ధికి పరిశోధనలు చేస్తుంటే గత ఐదేళ్లలో ప్రధాన పంటలకు సంబంధించి ఎలాంటి వంగడాలు ఉత్పత్తి చేస్తారని, పరిశోధనల నిమిత్తం మొత్తం ఎన్ని నిధులు కేటాయించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి భగీరత్ చౌదరి బదులిచ్చారు.గత ఐదు సంవత్సరాలలో ఇప్పటి వరకు 372147.4 క్వింటాళ్ల ఉత్పత్తి లక్ష్యంతో 2000 వంగడాలను 60 వ్యవసాయ క్షేత్రాల్లో 542891.9 క్వింటాళ్ల బ్రీడర్ సీడ్ ఉత్పత్తి చేశామని, రైతుల ప్రయోజనాల కోసం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా మొత్తం 2122.86 లక్షల క్వింటాళ్ల సర్టిఫైడ్ నాణ్యత కలిగిన విత్తనాలను పంపిణీ చేయగా, ఏపీలో గత ఐదేళ్లలో 786.6 క్వింటాళ్ల ఇండెంట్‌కు 1,930.4 క్వింటాళ్ల విత్తనాలు ఉత్పత్తి చేసినట్లు మంత్రి తెలిపారు.1840 వంగడాల్లో శీతోష్ణస్థితిని తట్టుకోగల 329 రకాలు కరువు, తేమ ఒత్తిడి, నీటి ఒత్తిడి సహనం, వరద నీటిలో మునిగిపోవడం, లవణీయత, క్షారత, సోడిక్, అధిక ఉష్ణోగ్రత సహనం, చలిని తట్టుకునేలా అభివృద్ధి చేశామని, 2019-20 నుండి 2023-24 వరకు బడ్జెట్ లో రూ. 3254.01 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.930.22 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు , ×జూ= ఇన్‌స్టిట్యూట్‌లతో సహా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధనా వ్యవస్థ నిరంతరం పరిశోధనలు చేస్తుందని, అధిక దిగుబడినిచ్చే, బయోటిక్, అబియోటిక్ మొత్తం 2000 రకాల వంగడాలను గత ఐదేళ్లలో విడుదల చేశామని వీటిలో 1840 వంగడాలు ప్రతికూల వాతావరణాన్ని తట్టుకుంటాయని మంత్రి బదులిచ్చారు.సీడ్ విలేజ్ కార్యక్రమం కింద తృణధాన్యాల పంపిణీకి 50 శాతం, వాతావరణ నిరోధక పంటల రకాలతో సహా పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పచ్చి రొట్ట విత్తనాలు 60 శాతం రాయితీతో రైతులకు సరఫరా చేస్తున్నామని, 2011లో ప్రారంభించిన 'నేషనల్ ఇన్నోవేషన్స్ ఇన్ క్లైమేట్ రెసిలెంట్ అగ్రికల్చర్ ', ఫ్లాగ్‌షిప్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్, వాతావరణాన్ని తట్టుకునే వంగడాల సాంకేతిక ఆవిష్కరణలపై కూడా దృష్టి పెడుతుందని, ఈ ప్రాజెక్ట్ కింద క్లైమేట్ రెసిలెంట్ విలేజ్ అభివృద్ధి చేయడంతో పాటు లొకేషన్ స్పెసిఫిక్ క్లైమేట్ రెసిలెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో 446 గ్రామాల్లో 2,13,421 క్షేత్రాల్లో 2,35,874 హెక్టార్ల విస్తీర్ణంలో నూతన వంగడాలు ఆవిష్కరిస్తున్నామని, నేషనల్ మిషన్ ఆన్ సస్టైయినబుల్ అగ్రికల్చర్ కింద అనేక పథకాలను

# చింతమనేని పై అవాకులు చవాకులు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం

**విలేకరుల సమావేశంలో కొల్లేరు ప్రాంత టీడీపీ నాయకులు సైదు గోవర్ధన్ ఆగ్రహం**

ఏలూరు సిటి, రాయల్ జర్నలిజం : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై అవాకులు చవాకులు మాట్లాడితే అబ్బయ్య చౌదరికి తగిన బుద్ధి చెబుతా మని కొల్లేరు ప్రాంత టీడీపీ నాయకులు సైదు గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదేపల్లిలోని గోవర్ధన్ నివాసంలో బుధవారం ఉదయం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూమాట తప్పం మడమ తిప్పం మీ పార్టీ సిద్ధాంతం అని చెప్పిన మీ నాయకుడిని ప్రజలు తిరస్కరించినా ఇంకా బుద్ధి రాలేదనివిమర్శించారు. కేవలం ఎమ్మెల్యే చింతమ నేని ప్రభాకర్ నాపై దౌర్జన్యంగా ధర్నాలు చేస్తున్నారని అంటున్న మీరు 2019లో నువ్వు గెలవగానే నువ్వు చేసింది ఏమిటి



అని, సోమరపాడు చేపల చెరువు, వలసపల్లి చేపల చెరువులను అన్యాయం గా మీ పార్టీ కార్యకర్తలతో ఎలా పట్టించి వేశావని ప్రశ్నించారు. కొల్లేరులో జరిగిన అవినీతి అక్రమాలపై నీకు దమ్ము ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలని అన్నారు.పక్కా ఆధారాలు పెట్టుకుని నేను కొల్లేరులో ఏమి చేయలేదు అనడం దౌర్భాగ్యం, దీనిపై మీడియా ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. అదే చింతమనేని ప్రభాకర్ 2024లో గెలిచిన తర్వాత మీ అనుచరులు చాపల చెరువులు చేస్తున్నా కూడా నీలా దౌర్జన్యం చేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ఎమ్మెల్యే చింతమనేని పై లేనిపోని అభండాలు వేయడం సరికాదని అబ్బయ్య చౌదరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న కొల్లేరు సీనియర్ నాయకులు సైదు గోవర్ధన్ తెలిపారు.

# పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

(మొదటి పేజీ తరువాయి)

వారిని ప్రజాస్వామ్యమే సరిదిద్దుతుంది. అది భారత రాజ్యాంగం గొప్పదనం. భారత రాజ్యాంగం అందరికీ సమానమే. కోటీశ్వరులకు ఎక్కువ ఓట్లు, సామాన్యులకు ఒక ఓటు... ఉండదు. దేశంలో అందరికీ ఒకటే ఓటు ఉంటుంది. ఆ ఓటే ఈ రోజు దేశాన్ని కాపాడుతోంది. కొన్ని దేశాల్లో పరిస్థితులు చూశాం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యంలో దిద్దుబాట్లు జరగవో, నియంతలు పుట్టుకొస్తారు. ఆ నియంతలను సాగనంపడానికి విప్లవాలు కూడా వస్తుంటాయి. ఇటీవలే సిరియాలో చూశాం... అంతకుముందు బంగ్లాదేశ్ లో చూశాం. ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నప్పుడు అలాంటి పరిస్థితులు వస్తాయి. కానీ భారతదేశంలో మాత్రం తరచుగా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి... ప్రజాస్వామ్యమే శ్రీరామ రక్షగా నిలుస్తోంది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి ఎలా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమిస్తున్నామో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇటీవలే ఐటీ మినిస్టర్ (లోకేశ్) అమెరికా వెళ్లారు. గూగుల్ కంపెనీ విశాఖ రావడానికి కృషి చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తే ఫలితం వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. పాజిటివ్ గా పాటుపడితే ఫలితాలు కూడా పాజిటివ్ గానే ఉంటాయి. నేను ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడాను. ఇప్పుడు డీప్ టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను. గూగుల్ తో ఒప్పందం చేసుకున్నది దాని గురించే. విశాఖలో భారీ టెక్ సెంటర్ ఏర్పాటు కానుంది. గూగుల్ వంటి దిగ్గజం విశాఖకు వస్తే వ్యూహాత్మకంగా అదొక గేమ్ చేంజర్ అవుతుంది. ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటు చేసి, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డీప్ టెక్ సేవలను అందించగలిగితే.. దాన్ని సీ కేబుల్ తో మిగతా ప్రపంచానికి అనుసంధానం చేయగలిగితే... ఇది గ్లోబల్ సర్వీస్ హబ్ గా తయారవుతుంది. కష్టపడి పనిచేసినప్పుడు ఫలితాలు రాకపోతే ఉపయోగం ఉండదు. అందుకే హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలి. అందుకోసం రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాల్సిన అవసరం ఉంది. అయితే నాలెడ్జ్ ఎకానమీకి, నాలెడ్జ్ సొసైటీకి తేడా ఉంది. ముున్ముందు ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేసే పరిస్థితి రావాలనుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు అభిలషించారు.

# సమష్టిగా పని చేద్దాం : పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

అందరికీ తెలుసు. ఉన్నతాధికారులతో, రెవెన్యూ యంత్రాంగం చేత సినిమా టికెట్లు అమ్మించడం నుంచి ఇసుక దోపిడీ వరకు అనేక పనులు చేయించింది.కామన్ మేన్ గా బయటి నుంచి చూస్తే మాకు ఎలా అనిపించిందంటే... ఎంతో సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉండి కూడా ఎందుకు ఇలాంటి వాటిపై ప్రశ్నించలేకపోయారనిపించింది. ఎంతో కష్టపడి ఐఏఎస్ కు ఎంపికైన మీరు ఈ స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే ఎందుకు మాట్లాడడం లేదు అని మాకు ఆశ్చర్యం వేసింది. శ్రీలంక, సిరియా వంటి దేశాల్లో ఏం జరిగిందో చూశాం. నిస్సహాయత నుంచి పెల్లుబుకిన ప్రజాగ్రహం ప్రభుత్వ పతనాలకు కారణమైంది. ఇవాళ్టికీ మా ఆఫీసు వద్దకు వచ్చి ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. నేను కాస్త కఠినంగా చెప్పేదేంటంటే... ప్రభుత్వ యంత్రాంగాలు సరిగా లేకపోతే ప్రజలు తప్పకుండా తిరగబడతారు. ఇలాంటివి మనం చాలా దేశాల్లో చూశాం.సైబరాబాద్ వంటి సిటీని క్రియేట్ చేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయనొక అవిశ్రాంత శ్రామికుడు. ఇప్పుడు మనం హైదరాబాద్ లో ఫ్లైఓవర్లపై వెళుతుంటే... ఒకప్పుడు అక్కడి రాళ్లు రప్పల మధ్య ఒక నగరాన్ని చూడగలిగిన వ్యక్తి చంద్రబాబు. మనమెవ్వరం అంతదూరం ఆలోచించలేకపోయాం. మనకు అక్కడ రాళ్లు రప్పలు కనిపించాయే కానీ, చంద్రబాబుకు మాత్రం అక్కడొక మహానగరం కనిపించింది. నాడు ఉమ్మడి రాష్ట్రాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లిన విధానం అభినందనీయం. నేను అధికారులను ఈ సందర్భంగా అర్థిస్తున్నాను... ప్రభుత్వానికి సహకరించండి. మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో మూడు చెక్ పోస్టులు పెట్టిన తర్వాత కూడా అక్రమాలు ఆగలేదంటే... మేం ఎవర్ని తప్పుబట్టాలో తెలియడంలేదు. ఒకరి వైపు వేలెత్తి చూపడం ఈజీనే. ఇది కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యత వహించాల్సిన అంశం. ఈ విషయాన్ని వాళ్లెలా విస్మరిస్తారు? కాకినాడ పోర్టును ఆవిధంగా వదిలేస్తే... కసబ్ వంటి ఉగ్రవాదులు సులభంగా దేశంలో చొరబడరా? నాడు ముంబయిలో ఏం జరిగిందో అందరం చూశాం. ఉదాసీనత కారణంగా.... ఉగ్రవాదుల దాడులతో 300కి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక విషయంలో కూడా చంద్రబాబు మొత్తుకుంటున్నారు. ఇసుక విధానంలో జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. మనం ఉన్నది ప్రజలకు సేవ చేయడానికి. మనం అందుకోసమే పనిచేద్దాం.... అందుకోసమే అంకితమవుదాం" అని పవన్ వివరించారు.

# చంద్రబాబు కాబట్టి సరిపోయింది!: పయ్యావుల

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాలనను సమీక్ష చేసుకుని, సరిదిద్దుకుంటూ ముందుకు పోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను, ఆదేశాలను అమలు చేయడం కోసం మనమందరం ఇవాళ ఇక్కడ సమావేశం అయ్యామని పేర్కొన్నారు. "సీఎం చంద్రబాబుతో నా ప్రస్థానం 30 ఏళ్ల కిందట ప్రారంభమైంది. 95లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంత ఆరాటం, తపనతో పనిచేశారో... 30 ఏళ్ల తర్వాత కూడా అంతకుమించిన ఉత్సాహంతో ఆయన పనిచేస్తుండడం ఇవాళ చూస్తున్నాం. ఆయన వెంట సుదీర్ఘకాలం నడిచిన వ్యక్తిగా... ఆయనలో నాకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ మిగిలిన జీవితం ఇక ప్రజల కోసమే అనే ఒక ప్రధాన లక్ష్యంతో, ప్రతి విషయంలోనూ ఒక మానవతా కోణం ఉండాలని ఆయన పడుతున్న తపన మనందరికీ స్ఫూర్తిదాయకం. అయితే, ఇది సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చేందుకు సమయం కాదు... క్లుప్తంగా విషయం వివరిస్తాను. నాలుగోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయనకు వారసత్వంగా వచ్చింది... రూ.10 లక్షల కోట్ల అప్పు! అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! అప్పులపై వడ్డీ చెల్లించడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! గత ఏడాది రాష్ట్ర ఆదాయంలో 99 శాతం జీతభత్యాలకు, పెన్షన్లకు మాత్రమే సరిపోయింది. అంతకుముందు సంవత్సరం చూస్తే.. జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేశారు. చెల్లించాల్సిన బకాయిలే రూ.1.30 లక్షల కోట్లు ఉన్నాయి. అత్యంత బాధాకరమైన పరిస్థితి ఏమిటంటే... ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. ఒకవైపు అప్పులు, మరోవైపు రాష్ట్రంలో ఆగిపోయిన ప్రాజెక్టులు... ఇవీ చంద్రబాబుకు వారసత్వంగా వచ్చిన అంశాలు. మామూలు వ్యక్తి అయితే ఇలాంటి సమస్యలతో నిద్ర కూడా పోలేరు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఇబ్బంది లేదు. చంద్రబాబు ఎంతో సమర్థతతో ఒక్కో అంశాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

# పవన్ ఎందుకు వెళ్లలేదు - చంద్రబాబుపై జగన్ కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు వస్తూనే విద్యుత్ ఛార్జీలు పెంచారని జగన్ ఆరోపించారు. గ్రామీణ రోడ్లపై కూడా ట్యాక్స్‌లు వేసే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సంపద సృష్టి అంటే.. బాదుడే బాదుడని ఎద్దేవా చేసారు. తమ హయాంలో మెడికల్ కాలేజీల రూపంలో, పోర్టుల రూపంలో మనం సంపద సృష్టించామని.. వీటిని పద్దతి ప్రకారం అమ్మే కార్యక్రమం పెట్టాడని మండిపడ్డారు.వెలిగొండ రెండు టన్నెల్స్ పూర్తి చేశామని జగన్ గుర్తు చేసారు. ఆర్ అండ్ అర్ కింద డబ్బులు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈనెల 13న రైతు సమస్యలపైన, కరెంటు ఛార్జీలపైన ఈనెల 27న, అలాగే ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం జనవరి 3న పోరుబాట లో భాగంగా నిరసన కార్యక్రమం చేస్తున్నామని జగన్ వివరించారు. దుష్ప్రచారం చేయడాన్ని ఒక పనిగా పెట్టుకున్నారని.. దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్టీలో ప్రతీ ఒక్కరికీ సోషల్ మీడియా ఖాతా ఉండాలని

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

## ఏలూరు జిల్లా నందు 354 నీటి వినియోగదారుల సంఘాలు: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు,** రాయల్ జర్నలిజం సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గెజిట్ నోటిఫికేషన్ ఏలూరు గెజిట్ నెం. 62, తేదీ: 11.12.2024న తేది బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విడుదల చేశారు. ఈ సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణ ఎపిఎఫ్ఎంఐఎస్ యాక్ట్ 1997 ప్రకారం ఏలూరు జిల్లా నందు 354 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయని, వీటిలో 23 గోదావరి పడమర కాలువ నీటి సంఘాలు, 54 కృష్ణా తూర్పు నీటి కాలువ సంఘాలు, 15 నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ నీటి సంఘాలు, తమ్మిలేరు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 6 నీటి సంఘాలు, శ్రీ కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి 5 నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువులుకు సంబంధించి 251 నీటి సంఘాలు ఉన్నాయని తెలిపారు.

# భూసమస్యలన్ని పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు

## రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



**జలుమూరు,** రాయల్ జర్నలిజం: భూసమస్యలన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.బుధవారం నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం, అంధవరం గ్రామంలో నిర్వహిస్తున్న మీ భూమి - మీ హక్కు రెవిన్యూ సదస్సులను కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిధిగా హాజరైనారు.ముందుగా రెవెన్యూ సదస్సుల పై ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలన్ని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం ఉంది అన్నారు. క్రమశిక్షణతో పని చేస్తే ఎవరికి సమస్యలు ఉండవన్నారు. వీఆర్వో లు నిక్కచ్చిగా పనిచేస్తే భూముల వివరాలు ఎప్పటికప్పుడు రెవిన్యూ రికార్డులలో నమోదు చేయాలన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేస్తామన్నారు. మీ సమస్య పరిష్కరించడం జరిగిందా లేదా మీ సెల్ ఫోన్ కి కచ్చితంగా మెసేజ్ అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులంతా రెవెన్యూ సదస్సులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలు నేరుగా వచ్చి తమ వినతిపత్రాల ద్వారా రికార్డులలో పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. సదస్సుల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో మండల సర్వేయర్, విఆర్వోలు, సచివాలయం సిబ్బంది రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...!

తాడేపల్లిగూడెం, రాయల్ జర్నలిజం ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భ ంగా గ్రామంలో కూడలి ప్రాంతాల్లో ప్రజలు రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి మరి తెలుసుకు న్నారు. దీనిపై స్థానికులు గత ప్రభుత్వ విధానాల వల్ల తాము పడిన ఇబ్బం దులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చారు. పలు సమస్యలపై ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని భరోసాని చ్చారు. పట్టణాల దీటుగా పల్లెల అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నారన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం

## ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి)



**ఏలూరు,** రాయల్ జర్నలిజం గత ప్రభుత్వ పాలనలో గ్రామస్థాయిల్లో నెలకొన్న భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి మీ భూమి - మీ హక్కు కార్యక్రమం ఎంతగానో దోహదమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు సమీపంలోని శనివారపు పేట గ్రామ సచివాలయం వద్ద బుధవారం మీ భూమి - మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,, ఆ ప్రాంతానికి సంబంధించి భూపరమైన సమస్యలున్న వారినుండి వినతులు స్వీకరించారు. స్వయంగా ఆయనే ప్రత్యేకంగా సమస్యలను సైతం నమోదు చేసుకున్నారు. సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలన కారణంగా గత ఐదేళ్లలో రెవెన్యూ పరంగా అనేక సమస్యలు తిష్టవేశాయని ఆరోపించారు. అంతేకాకుండా అనేక అవకతవకలు చోటుచేసుకోవడంతో కూటమి ప్రభుత్వాధినేతలు వాటిన్నింటిపై ప్రత్యేక దృష్టిసారించి, పరిష్కారాలందించే క్రమంలో మీ భూమి - మీ హక్కు పేరుతో రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం ఏలూరు నియోజకవర్గంలో విలీనమైన 7 గ్రామ పంచాయతీల ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్ని ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ లక్ష్యాలు సత్ఫలితాలందించే దిశగా సాగుతాయని ఎమ్మెల్యే చంటి సూచించారు. ఈ సదస్సులో డిప్యూటి కలెక్టర్ ఎం. ముక్కంటి, ఏలూరు అర్బన్ తహశీల్దార్ జీ.వి. శేషగిరి, కో - ఆప్షన్ సభ్యులు ఎస్యెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ గునిపూడి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, పెద్దిబోయిన శివప్రసాద్, రెడ్డి నాగరాజు, మాజీ కార్పొరేటర్ గూడవల్లి వాసు, మాజీ ఎంపిపి అద్దంకి రాంబాబు, టిడిపి నాయకులు కడియాల విజయలక్ష్మి, లంక వెంకట రాజశేఖర్, లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ చర్యలు చేపట్టండి

- భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించండి
- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం
- 2027 జూన్ కల్లా పోలవరం పూర్తి చేస్తాం
- జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్

**అమరావతి,** రాయల్ జర్నలిజం:జిల్లాల్లో జల వనరుల సంరక్షణ చర్యలకు అధిక ప్రాధాన్యమిచ్చి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో జలవనరుల విభాగం ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ జలవనరులను సమర్థవంతంగా నిర్వహించడం చాలా ముఖ్యమన్నారు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్లు డ్యామ్ లు, కాలువ నిర్వహణ, గేట్ల మరమ్మత్తులు పూర్తిగా వదిలేశారని, ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే తిరిగి అమర్చేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకురాని దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ఈ సారి మనం సమర్థవంతంగా జల వనరులను ఉపయోగించామన్నారు. నీరు వృధా కాకుండా దాదాపుగా అన్ని రిజర్వాయర్లను నీళ్లతో నింపుకోగలిగామన్నారు. కాలువల మరమ్మతులు పర్యవేక్షించాలన్నారు. వచ్చే రెండు సీజన్లలో కనీసం 8 మీటర్లలో భూగర్భ జలాలుండేలా చూసుకోవాలన్నారు. నదుల అనుసంధానం క్లిష్టమైన లక్ష్యమని, దానికి రూ.లక్ష కోట్లు అవుతుందని, అయితే కేంద్రం సహకారంతో ఎలా ముందుకెళ్లాలనేది ఆలోచిస్తామన్నారు. కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేస్తే రాయలసీమ సస్యశామలవుతుందన్నారు.

**2027 జులైకి పోలవరం పూర్తి చేస్తాం:** పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ తెలిపారు. ఈసారి వరుణుడు కరుణించాడని, అన్ని జలాశయాలు నింపుకోగలిగామన్నారు. అయితే క్లౌడ్ బరస్ట్ లు ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ లు జరగడం వల్ల జిల్లాలో అనూహ్యంగా వర్షాలు కురిశాయన్నారు. బుడమేరు ఎగువ ప్రాంతంలో కూడా అనూహ్యంగా ఇలా జరగడం వల్లే వరదలు సంభవించాయన్నారు. భవిష్యత్తులో ఈ క్లౌడ్ బరస్ట్ లు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలనేదానిపైన పనిచేస్తున్నామన్నారు. జిల్లాల్లో కలెక్టర్లంతా నరేగా పనుల్లో చెక్ డ్యామ్ ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాల్లో అధనంగా నీరు నిల్వ చేయడానికి అవకాశమున్న కొత్త ప్రాంతాలను అన్వేషించాలన్నారు. పులిచింతల డ్యామ్ నిండుగా ఉందని, ఈ డ్యామ్ నుంచి వచ్చే జూన్ ఖరీఫ్ సీజన్ కు నీళ్లు విడుదల చేస్తామన్నారు. వర్షాలు బాగా కురవడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జల మట్టం కూడా పెరిగిందన్నారు.

# అరుణాచలంలో కార్తీక దీపం

## దర్శనానికి వెళ్లే జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**ఒంగోలు,** రాయల్ జర్నలిజంఈ నెల 13న తమిళనాడులోని తిరువణ్ణామలై లోని శ్రీ అరుణాచలేశ్వర దేవాలయంలో నిర్వహించబడుతున్న కార్తీక మహా దీపం ఉత్సవములో మహా దీపాన్ని దర్శించేందుకు తమిళనాడుతో పాటు ఆంధ్ర ప్రదేశ్ నుండి అధిక సంఖ్యలో ప్రజలు వెళ్తున్న నేపథ్యంలో, ఏపీ నుండి తిరువణ్ణామలై వైపు వెళ్లే భక్తుల తరలింపును సులభతరం చేయడానికి తమిళనాడు గవర్నమెంట్ వివరణాత్మక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ప్రజలకు ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.



**ట్రాఫిక్ ఇక్కట్లు లేని ప్రాంతాల్లో తాత్కాలిక బస్టాండ్లు:** తిరుపతి, చిత్తూరు రూట్ల నుంచి వెల్లూరు రోడ్డు మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే ఏపిఎస్ ఆర్టీసి బస్సుల కోసం తిరువణ్ణామలై బైపాస్ రోడ్డు వద్ద దీపం నగర్ జంక్షన్ సమీపంలో "తాయ్ ముగాంబిక నగర్" మరియు %ఖాఖూ% నగర్ వద్ద 2 ప్రత్యేక తాత్కాలిక బస్ స్టాండ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.

**కార్ పార్కింగ్‌లు:**
తిరుపతి-చిత్తూరు మార్గాల నుంచి వెల్లూరు రోడ్డు మీదుగా తిరువణ్ణామలైకి వచ్చే కార్ల కోసం వేలూరు రోడ్డు లోనే 13 కార్ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 12 ఉదయం 7 గంటల నుండి వెంగిక్కల్ థెండ్రాల్ నగర్ దాటి తిరువణ్ణామలై పట్టణంలోకి ఎటువంటి కార్లకు అనుమతి లేదన్నారు. ఈ విషయాన్నీ భక్తులు గమించాలని సూచించారు.ఈ బస్ స్టాండ్‌లు మరియు కార్ పార్కింగ్‌లకు మార్గనిర్దేశం కోసం భక్తులు తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నెం.9363622330కి 'HELLO' అని %ఔప్ర్తుఫ్‌రాబూజూ% సందేశాన్ని పంపితే అక్కడికి చేరుకొనుటకు మీ మొబైల్ కు Google Maps లింక్ ద్వారా మార్గదర్శకత్వం అందించబడుతుంది.భక్తులు ఈ తాత్కాలిక బస్టాండ్‌లు మరియు కార్ పార్కింగ్ ప్రాంతాల నుండి తిరువణ్ణామలై టౌన్ వరకు వెళ్ళుటకు ఉచిత, ప్రైవేట్ మరియు ప్రభుత్వ షటిల్ బస్సులు క్రమ వ్యవధిలో నడప బడతాయని తెలిపారు.

**భక్తుల పాటించాల్సిన మార్గదర్శకాలు:** భక్తులు తమ వాహనాలను రోడ్డు పక్కన పార్క్ చేయరాదు. నిర్ణీత పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి. భక్తులు క్యూ విధానాన్ని అనుసరించి ఆలయ అధికారులకు సహకరించాలి. భక్తులు 4 దేవాలయాల గోపురాల ముందు మరియు (గిరి ప్రదక్షణ) గిరివలం మార్గంలో ఎక్కడా కర్పూరం వెలిగించడం చేయరాదు. భక్తులు తమ మొబైల్ ఫోన్లు, ఆభరణాలు మరియు విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి మరియు అపరిచితులకు ఇవ్వరాదు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే, వెంటనే (గిరి ప్రదక్షణ) గిరి వాలం మార్గంలో అందుబాటులో ఉన్న పోలీసులకు తెలియ చేయాలి. ఏదైనా సహాయం కొరకు భక్తులు "May I Help You Booth " సమీపంలోని పోలీసులను సంప్రదించవచ్చు. ఈ నెల 12 (07:00 ఙూవీ%) నుండి 15 (06:00 భ్రావీ%) వరకు తిరువణ్ణామలై టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నంబర్:04175-222303, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయ నెంబర్:9498100431, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్:9159616263, లేదా అత్యవసర డయల్ 100 ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చు. (గిరి ప్రదక్షణ) గిరివాలం మార్గంలో ఉన్న నీటి వనరులలోకి భక్తులు వెళ్లరాదు. భక్తులు తమ పాదరక్షలను నాలుగు గోపురాల దగ్గర లేదా(గిరి ప్రదక్షణ) గిరి వాళం మార్గంలో ఎక్కడా ఉంచరాదు. పాదరక్షలు భద్రపరిచే కేంద్రాలు వద్ద ఉంచాలి. గిరివాలం మార్గంలో తాత్కాలిక దుకాణాలు లేదా తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయడం మరియు గ్యాస్ సిలిండర్లను ఉపయోగించి వంట చేయడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. అనుమతి లేకుండా అటవీ ప్రాంతాల్లోకి ప్రవేశించడం లేదా కొండ ఎక్కడానికి ప్రయత్నించడం నేరం. అటువంటి వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే సమీపంలోని వైద్య శిబిరాల నుండి వైద్య సహాయం పొందవచ్చు. ఈ మహా దీపోత్సవానికి వివిధ రాష్ట్రాలు నుంచి వచ్చే భక్తులు పై సూచనలు సలహాలను పాటిస్తూ, తిరువణ్ణామలై జిల్లా పోలీస్ అధికారులకు సహాయ సహకారాలను అందించాలని కోరారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# మాకు పాఠాలు చెప్పండి మహాప్రభో.. ఉపాధ్యాయులపై విద్యార్థుల ఫిర్యాదు..!



అమరావతి : సైన్స్ పాఠాలు చెప్పడం లేదంటూ ఉన్నతాధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేశారు. స్కూల్‌కు వస్తున్నాం కానీ పాఠాలు వినడం లేదని, ఉపాధ్యాయులు పాఠాలు చెబితే ఎందుకు వినమని విద్యార్థులు ఉన్నతాధికారులకు రాసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.. మాకు పాఠాలు చెప్పండి మహా ప్రభో అంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులను ఆ పాఠశాలలోని తొమ్మిదో తరగతి విద్యార్థులు ఆశ్రయించారు.కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి బీ సెక్షన్‌కు ఫిజిక్స్ టీచర్ సైన్స్ పాఠాలు చెప్పడం లేదని విద్యార్థులంతా కలిసి ఎంఈఓకు వినతి పత్రం అందజేశారు. స్కూలులో నలుగురు సైన్స్ టీచర్లు ఉన్నప్పటికీ ఒక్క 9వ తరగతి బీ సెక్షన్‌కు మాత్రమే టీచర్లు ఎందుకు పాఠాలు చెప్పడం లేదో అర్థం కావడం లేదు. పాత టీచర్ కొత్త టీచర్ మీద నెట్టి వేయడం, కొత్తగా వచ్చిన టీచర్ పాత టీచర్ చెబుతాడు లే అని అతని మీద నెట్టి వేయడంతో విద్యార్థుల సిలబస్ కాక నానా అవస్థలు పడుతున్నారు. ఇంతవరకు ఫిజిక్స్ సబ్జెక్ట్‌లో మొదటి లెసన్ కంప్లీట్ కాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో విసిగిపోయిన విద్యార్థులు స్కూల్ హెడ్‌మాస్టర్ దగ్గరకు వెళ్లి మా పరిస్థితిని అర్థం చేసుకోండి మేడం అని చెప్పగా నాకీ తలనొప్పి పెట్టవద్దు కావాలంటే నేను కూడా మీతో పాటు సంతకం పెడతా ఎంఈఓ మేడంకు మీరు వెళ్లి చెప్పుకోండి అని హెడ్‌మాస్టరే అన్నారంటే కనీసం ఉపాధ్యాయులను తాను కంట్రోల్లో పెట్టలేని పరిస్థితిలో ఉంది అనేది క్లియర్‌గా అర్థం అవుతుంది. ఇక అక్కడి నుంచి విద్యార్థులంతా కలిసి ఓ వినతి పత్రాన్ని ఎంఈవోకు అందించగా దానిని డీఈవోకు పంపించిన ఎంఈవో పరిస్థితిని అంతా జిల్లా అధికారికి వివరించారు. దీంతో డీఈవో స్కూల్లో విచారణ చేపట్టారు. 9వ తరగతి విద్యార్థులను పిలిచి వారు రాసిన వినతి పత్రంపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు వారి బాధలను చెప్పారని, ఇక్కడున్న హెచ్‌ఎం అలాగే ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపం ఉందని విద్యార్థులకు పాఠాలు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. వారిని వివరణ కోరినట్లు, వివరణ ఇచ్చిన తర్వాత వారిపై చర్యలు తీసుకుంటామని డీఈవో స్పష్టం చేశారు. ఏది ఏమైనా టీచర్ల మధ్య ఏమి ఉన్నా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం చాలా నీచమైన పనిగా కనబడుతుంది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, స్థానికులు ఉపాధ్యాయులు తీరుపై మండిపడుతున్నారు.

# ఢిల్లీ కేంద్రంగా రేవంత్ కీలక మంత్రాంగం..!



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ జైపూర్ వెళ్లారు. అక్కడ వివాహానికి హాజరైన తరువాత ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రు లను కలవనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల పైన చర్చించనున్నారు. ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతోనూ రేవంత్ భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ పైన మరోసారి చర్చ మొదలైంది. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశం చర్చించనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ ఢిల్లీ టూర్ తరువాత రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

### కేంద్ర మంత్రులతో భేటీ

సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో కీలక అంశాల పైన నిర్ణయాలు జరిగే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో రేవంత్ అక్కడే కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి మద్దతు కోరుతూ ఇప్పటికే రేవంత్ పలు అంశాల పైన కేంద్రాన్ని కలిసారు. తాజా పర్యటనలో మరోసారి రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టుల అనుమతులు.. ఆర్దిక పరమైన అంశాల పైన చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు అనుమతుల పైన రేవంత్ చర్చిస్తారని సమాచారం. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్ మెంట్ రేవంత్ కోరారు. వారితో వరుసగా సమావేశాలు జరగనున్నాయి.

### హామీల అమలు

ఈ పర్యటనలోనే రేవంత్ పార్టీ ముఖ్య నాయకత్వంతో చర్చలు చేయనున్నారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పైన చర్చ జరుగుతోంది. రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీ సందర్బంలో ఈ అంశం చర్చకు వస్తోంది. కాగా, రేవంత్ ఈ అంశం పైన ఆచి తూచి స్పందిస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రుణమాఫీ చేసిన రేవంత్ ప్రభుత్వం.. జనవరిలో సంక్రాంతి తరువాత రైతుభరోసా చెల్లించేలా ఆర్దిక వనరులను సమీకరించుకుంటోంది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రైతుభరోసా అమలు అర్హతల పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. సంక్రాంతి తరువాత రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ఇప్పటికే రేవంత్ స్పష్టత ఇచ్చారు.

### హైకమాండ్ తో చర్చలు

ఇక, రాజకీయ నియామకాల పైన రేవంత్ పార్టీ నాయకత్వంతో చర్చించనున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ పై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు. క్యాబినెట్ విస్తరణపై ఆశావహులు ఇప్పటికే ఎదురు చూస్తున్నారు. ఈ నెల 16న తిరిగి తెలంగాణ అసెంబ్లీ సమావేశా లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో పాలనా పరంగా తీసుకొచ్చే కీలక మార్పులతో పాటుగా హైడ్రా అంశం పైన సభలో చర్చించనున్నారు. దీంతో పాటుగా రెవిన్యూ చట్టాల పైన నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం అవుతున్న వేళ రేవంత్ తన ఢిల్లీ పర్యటనలో పార్టీ ముఖ్య నేతలతో మంత్రాంగం ఆసక్తి కరంగా మారుతోంది.

# వంగవీటి రాధాకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ అదేనా?



అమరావతి : రాజ్యసభ ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నేత వంగవీటి రాధా, ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాధా రాజకీయ భవిష్యత్తు, టీడీపీ వ్యూహాలపై ఈ భేటీ రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారి తీసింది.2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో వంగవీటి రాధాకు టికెట్ సర్దుబాటు చేయలేని పరిస్థితుల్లో ఆయనకు భవిష్యత్తులో రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి హామీని టీడీపీ నాయకత్వం ఇచ్చినట్టు ప్రచారం ఉంది. ప్రస్తుత రాజ్యసభ ఉప ఎన్నికల సమయంలో రాధాకు రాజ్యసభ ఛాన్స్ అవకాశం లభించకపోవడంతో సీఎం పిలిచి మాట్లాడినట్టు సమాచారం.

### త్వరలో రాధకు ఎమ్మెల్సీ

2025 మార్చిలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో ఆయనకు అవకాశం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ భేటీ రాధాకు కీలకమైన హామీ పొందే దిశగా జరగగా, టీడీపీ ఆయనను భవిష్యత్ రాజకీయాల్లో కీలకంగా నిలపాలన్న వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

### అన్నీ బాగుంటే మంత్రి పదవి కూడా

వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి లభిస్తే, రాబోయే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో ఆయనకు మంత్రిత్వ బాధ్యతలు అప్పగించే అవకాశాలు కూడా ఉన్నాయని తాజా సమాచారం. కాపు సామాజికవర్గంలో ప్రముఖంగా ఉన్న వంగవీటి రాధాను, టీడీపీ మరింత బలమైన నాయకుడిగా చేసుందుకు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. వంగవీటి రంగా కుమారుడిగా రాధా, కాపు సామాజిక వర్గానికి ఐకాన్‌గా ఉండడమే కాకుండా, ఆ వర్గంలో టీడీపీ పట్టు బలపర్చడానికి టీడీపీ పెద్దలు వ్యూహరచన చేస్తున్నట్లు మరో స్పెక్యులేషన్ కూడా ఉంది.వంగవీటి బ్రాండ్‌ను ఉపయోగించుకుంటూ రాధాకు మంచి రాజకీయ భవిష్యత్తును సృష్టించాలన్న టీడీపీ ఆలోచన కొత్త మలుపు తిరిగేలా చేస్తోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వంగవీటి రాధా భవిష్యత్‌ను ప్రాముఖ్యతతో చూసే టీడీపీ, ఆయనకు రాజకీయ పదవులు, అవకాశాలు కల్పించే దిశగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# తిరుమలలో ప్రతి టీటీడీ ఉద్యోగికి ఉద్యోగికి నేమ్ బ్యాడ్జ్.. భక్తుల కోసం కీలక నిర్ణయం



అమరావతి : టీటీడీ ఉద్యోగులకు సంబంధించి ఛైర్మన్ బీఆర్ నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే టీటీడీ ఉద్యోగులకు నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. తిరుమలకు వచ్చే భక్తులతో కొందరు టీటీడీ ఉద్యోగులు దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తనకు తెలిసిందన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఉద్యోగులు భక్తుల విషయంలో బాధ్యతగా ఉండాలన్నారు. ఈ మేరకు ఈ సరికొత్త నిర్ణయంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ట్వీట్ చేశారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ఉద్యోగులందరికీ త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయానికి కారణాలను వివరించారు.. కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చింది అన్నారు. భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే టీటీడీ ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోను అన్నారు. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుంది అంటున్నారు.తిరుమల శ్రీనివా సుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా.. అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నాను అన్నారు. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాను అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతిరోజూ దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.. అయితే కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిం చారనే విమర్శలు రావడంతో టీటీడీ ఛైర్మన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు టీటీడీ పాలకమ ండలి మరోసారి సమావేశంకానుంది. కొత్త బోర్డు ఏర్పాటైన తర్వాత రెండో సమావేశం.. ఈ నెల 24వ తేదీ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన, బోర్డు సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే మొదటి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండో సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలతోపాటు గతంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించే అవకాశం ఉంది. సామాన్య భక్తులు సులభంగా, సౌకర్యవంతంగా శ్రీవారిని దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించి మరింత సమర్థంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ మేరకు పలు తీర్మానాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.తిరుమల శ్రీవారి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుందని శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. 'ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియను న్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ఈ ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు' అన్నారు.'పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది' అని టీటీడీ ప్రకటనలో తెలిపింది.మరోవైపు తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10వ తేదీ నుంచి వైకుంఠ ఏకాదశి ప్రారంభంకానుంది. శ్రీవారి ఆలయంలో ఉదయాన్నే ధనుర్మాస కైంకర్యాలు, నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత వైకుంఠ ప్రదక్షిణ మార్గాన్ని తెరచి ప్రారంభిస్తారని శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. పది రోజులపాటు ఈ వైకుంఠ ద్వారాలు తెరిచి.. భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తాము అన్నారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ ఖరారు - సంక్రాంతి సెలవుల్లో మార్పు..!



అమరావతి : ఏపీలో పదో తరగతి పరీక్షల తేదీలు ఖరారయ్యాయి. ఇందుకు సంబంధించి విద్యా శాఖ తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. తొలుత మార్చి 15 నుంచి పరీక్షలు నిర్వహించేలా ఆలోచన జరిగింది. అయితే, తాజాగా విద్యాశాఖ ప్రతిపాదనల మేరకు మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల షెడ్యూల్ ను ఖరారు చేసారు. ఇప్పటికే 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. కాగా, టెన్త్ విద్యార్థులకు సంక్రాంతి సెలవుల్లోనూ మార్పు చేసారు.

### మార్చి 18 నుంచి ప్రారంభం

ఏపీలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ను విద్యా శాఖ అధికారులు సిద్దం చేసారు. ఇప్పటికే పరీక్ష ఫీజు ప్రక్రియ మొదలైంది. తొలుత మార్చి 15 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని భావించారు. కానీ, ఇప్పుడు తాజా షెడ్యూల్ మేరకు మార్చి 18 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పరీక్షల నిర్వహణ షెడ్యూల్ ను ప్రభుత్వ పరిశీలనకు పంపారు. తాజా ప్రతిపాదనల మేరకు మార్చి 18 నుంచి మార్చి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ మార్చి 10 తో ముగియనుంది.

### పరీక్షల షెడ్యూల్

దీంతో, మార్చి 18 నుంచి పరీక్షలు ప్రారంభించి.. నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ప్లాన్ చేసారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల ఎంపిక పైన జిల్లా విద్యా శాఖ అధికారులకు మార్గదర్శకాలు తాజాగా జారీ అయ్యాయి. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, 19న ద్వితీయ భాష, 20న ఇంగ్లీషు, మార్చి 22న గణితం, 23న ఫిజికల్ సైన్స్, 26న బయోలాజికల్ సైన్స్, 27న సామాజిక అధ్యయనాలు, 28న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ -2, మార్చి 30న మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2 నిర్వహించాలని తాజాగా నిర్ణయించారు. ఈ మేరకు అధికారికంగా పరీక్షల షెడ్యూల్ ను ప్రకటించనున్నారు. ఇప్పటికే పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల్లోకి వచ్చింది.

### సంక్రాంతి సెలవులు

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరు సెషన్లలో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ ప్రణాళికలో సూచించినట్టు ఆదివారం కూడా నిర్ణీత సబ్జెక్టులు బోధించాలని నిర్దేశించారు. పదో తరగతి విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. సంక్రాంతికి పదో తరగతి విద్యార్థులకు మూడు రోజులకే పరిమితం చేసారు. అందులో భాగంగా జనవరి 13, 14, 15 తేదీలు (సంక్రాంతి సెలవులు) మినహా అన్నిరోజులూ అదనపు తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ పేర్కొంది. పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు ఆరు సెషన్లలో తరగతులు నిర్వహించనున్నారు.

# A roadmap for modernising India's security framework

A comprehensive approach to urban mobility, affordability and infrastructure is the need of the hour to reclaim Delhi's air and ensure a healthier, sustainable futureThe recent 2 days 59th All India Conference of Director Generals of Police in Bhubaneshwar augurs very well for drawing a future roadmap of policing in India. Prime Minister Narendra Modi's call for a SMART way of policing has once again brought forward the need for modernisation of Indian Police and Security Agencies which can help India move on the path of high-powered police technology with the most efficient and latest technologies. Recent challenges to the security of India bring to light an important fact that India needs to diversify its strategies to counter the challenges it faces lately from digital frauds, artificial Intelligence misuse and cyber crimes. Prime Minister emphasised the need to come together and closely cooperate in fighting the latest threats by developing strategies for the establishment of an extremely capable intelligence system to ensure such threats can be encountered at early stages.SMART POLICING appears to be the only solution for protection against the multiple threats from diverse and very intense new waves of terror, cyber criminals, drug traffickers, economic offenders, smugglers, criminals, naxals, arms dealers and insurgents. It would provide a platform for multi-layered security cooperation that would deal with various issues related to terrorism — right from the funding of terrorist activities, policing cooperation, dealing with cyber threats, secrecy through enhancing technological innovations and tightening the border to maritime security information-gathering exercise .Cooperation and coordination in communication capabilities and management of security arrangements to deal with any kind of threat are the main objectives of his call. Besides, a modernisation of the Police is also imperative given the possible threats from religiously motivated bands of distraught minds. The Prime Minister has called for a smart way of policing and usage of interoperable and transferable technologies such as drones that would open a new gateway to meet complex security challenges. Over the years a great deal of literature has appeared on India's police and the need for reforms. Policies are being made to enable the force to adapt to the challenging environment and efficiently implement recommendations suggested by the panels on reforms. As the threats today are more severe and enemies more organised than ever before, new concepts of safety and security need to be followed. Whereas globalisation has provided a concept of a global village deeply interwoven in a comprehensive view of society, market, freedom, choice, empowerment, peace, opportunities, linkages and politics, its impact has created a socio-political quagmire, particularly in developing societies. In this context, there is a growing global consensus on addressing critical issues in policing by focusing on the following key areas: Bridging Theory and Practice: Linking traditional policing theories to the evolving challenges faced by law enforcement today. Analyzing Pressures: Developing fresh insights into the various areas of concern and the mounting pressures on police forces. Role of Police in Market Dynamics: Defining the role of police in navigating market forces while maintaining impartiality and fairness. Implementing Reforms: Demonstrating how the reform models proposed by various commissions can be effectively applied in real-world scenarios, in alignment with democratic principles, environmental considerations, globalization, and governance. Driving Change: Exploring innovative policing methods to foster change and build public trust and confidence. Global Knowledge Integration: Leveraging the latest global research and advancements in the field of policing to modernise and upgrade law enforcement practices. Police being a State subject under



Article 246, at times the force becomes a matter of battle of wits. Apart from undertaking counter-terrorist operations, police also have to play a crucial role as protector of the day-to-day law and order.This has increased pressure on them to get quick results. Besides, the prevailing level of dissatisfaction among the subordinate level, police officers have adversely affected the attitude of police towards problems. Police are often asked to fight a low-cost war where the enemy is their countrymen. Calling the police to put down civil disturbances is a tedious job. Many scientific methods and modern changes have been introduced in policing in India ever since the police commission report was drafted many years ago. Police are an extremely vital source of security for the community.But this alone will not benefit unless people are sensitised about the achievements of positive policing. Some experts on policing are of the view that the values, attitudes, methods, aspirations commitment, etc, of these services need overhauling. Some are of the view that the quality and efficiency of the security forces largely depend on their service conditions, cooperation, training, practice, level of interaction with the general masses and strict methods of appointment. It is, therefore, in the interest of the Government to recruit and attract personnel of high integrity and great calibre.For successful training of personnel of paramilitary and police forces, certain parameters of pre-recruitment education, experience, proportion of insiders and outsiders, methods of recruitment, postings, and length of service must be reviewed. There is also a need for more productive relationships among paramilitary forces, Intelligence agencies, local police, the Army, and the local population.The Government has made all efforts towards sensitisation of police by inculcating a humane approach in policing and introducing the study of human rights legislation in training. Certain suggestions can go a long way in driving better results for policing: (a) There should be initiative in implementing development plans in consultation with experts from various other branches; (b) Development of capability to anticipate foreboding and security needs; (c) This is possible by conducting specialised courses for monitoring security situations. Globalisation and its negative implications are putting forward a challenging environment for policing.Therefore, the police need to diversify its activities by bringing together technical and professional expertise based on many decades of experience in maintaining internal security. It is high time we realised that police alone cannot stop the crime, the entire society should make substantial efforts towards ensuring the safety and security of fellow citizens.The police also need to play an important role as crime preventers and in this regard, developing qualities such as a high level of diligence, intelligence, dedication, determination and the ability to grasp complex situations is a must. It is high time we realised that the police alone cannot stop crime; the entire society should make substantial efforts towards it. The SMART Police and modernised ways of policing hold the key to the future of the security and safety of every individual.

# Philippines confronts Chinese assertiveness

The South China Sea remains a flashpoint of escalating tensions as China intensifies its aggressive maritime activities, targeting nations like the Philippines CNS Admiral Dinesh Tripathi during his customary briefing of media before Navy Day last week expressed concern about Chinese maritime activities in the South China Sea, all of which China claims. Two countries it especially targets in SCS are Taiwan and the Philippines in whose waters it has indulged in offensive naval actions. It signed a defence agreement with the US in 1951; last month it signed an intelligence and technology agreement facilitating satellite intelligence and access to high-grade US weaponry following President Marcos promulgating Maritime Zone Act and Archipelago Sea Lanes Act that China denounced and summoned its envoy. US Defence Secretary Llyod Austin told his counterpart Gilberto Teodoro: We are more than allies; we're family.The week-long ASEAN summit in Vientiane, Laos from 6 to 12 October witnessed stern exchanges between China, the US and the Philippines especially over the South China Sea at a time when the West is seized with Ukraine and West Asia crises, even as President-elect Trump is issuing multiple threats. While Chinese Premier Li Qiang blamed 'external forces" for interfering in regional affairs, US Secretary of State Antony Blinken said the US is concerned about increasingly dangerous and unlawful activities of China in disputed SCS. Marcos complained to ASEAN leaders that his country continues to be subjected to Chinese bullying and




intimidation.Earlier that week PM Narendra Modi attended the 19th India-ASEAN meeting and made a powerful presentation of Delhi's Act East policy and criticised China for its expansionist policy in SCS. The Chinese have been testing the waters in the Philippines EEZ in SCS Filipinos call the West Philippines Sea with several forays against Filipino boats to check how far the US will go in its support. Filipino vessels in their EEZ have faced intimidation and bullying by Chinese coast guard ships over the dispute Thomas Shoal 2 where Sierra Madera a Philippine vessel has been grounded since 1999 to assert its sovereignty.The Chinese are equally active and defiant against Japan in the East China Sea and recently crossed the First Island chain for the first time with an aircraft carrier and two warships.Taiwan continues to face periodic challenges as China relentlessly violates the 2016 UNCLOS ruling that the Philippines secured over China's illegal claim to the South China Sea under its 9-dash line. During my interaction with Philippines security experts in Manila in June, clashes over the resupply of a marooned vessel in Thomas Shoal 2 had reached the climax; and some suggested it could be a feint for Taiwan. The incident had ruffled feathers in Manila with calls for invoking the US Mutual Defence Agreement which gets triggered only during armed external attack.Clashes have occurred between the two sides and despite talks and a hotline, no compromise was reached. On September 28 Chinese Navy missile boat fired laser beams at a Philippines Cessna Patrol aircraft while Filipino coast guard vessels continued to be chased. Chinese insisted resupply of the marooned ship would happen under their supervision and in a mid-August clash, several Chinese ships blocked passage of Filipino supplies for the stranded ship.The Chinese have said that the Philippines ship is illegally stranded/marooned at the disputed Thomas Shoal atoll which it owns as part of its claim to SCS. China calls it Xianbin Reef which is 150 km west of the Philippines island of Palawan. As before, it had repeatedly said it would promulgate its maritime laws including the use of firearms and arrest offenders in defence of its sovereignty and national interest. Teodoro said at the end of August that Thomas Shoal is a sovereignty issue of the Philippines.According to South China Morning Post (September 16), Admiral Samuel Paparo, US Indo-Pacific Command accompanied by Gen Romero Brawner, Chief of Philippines armed forces, said there is a range of options as counter-measures for the Chinese grey zone tactics adding the US is ready to escort Philippines ships in SCS in event of a spike in hostilities. Brawner said they would seek help if the Chinese blocked food supplies and soldiers were dying of hunger. In Manila, I was asked whether resupply by other means like helicopters was feasible and had suggested discussing it with their US allies. Meanwhile, Paparo took a video call with Gen Wu Yanan, PLA Southern Theatre Commander responsible for SCS and Taiwan.Wu attended an International conference at the Indo-Pacific command in Hawaii in September even as Teodoro took the contingency of escalation to the next level, of the Chinese towing away the grounded Sierra Madera which would constitute an act of war; invoking a defence pact with the US. A code of conduct for ASEAN in SCS has been in the works for two decades but is far from fruition.It is akin to India's LAC/border with China that Beijing has refused to resolve as it would put a stop to grey zone tactics and salami slicing. India has voiced clear support for the Philippines during the June 17 clash with the Chinese coast guard and Foreign Minister Jaishankar has been on a goodwill visit. Delhi has sold Brahmos anti-ship missiles to Manila, the first country to buy them. Former Defence Secretary, Giridhar Aramane was in Manila recently for the fifth Joint defence cooperation dialogue. While Taiwan may not be on the cards, Thomas Shoal 2 could end up in Chinese possession as Mischief Reef 24 km north of it did in 2012.

# Arvind Kejriwal Rules Out Congress Alliance For Delhi Assembly Elections: 'No Possibility'

Arvind Kejriwal on Thursday reaffirmed that the Aam Aadmi Party (AAP) will contest the forthcoming Delhi assembly elections independently, ruling out any possibility of an alliance with the Congress."Aam Aadmi Party will be fighting this election on its own strength in Delhi. There is no possibility of any alliance with Congress," Kejriwal posted on X, amidst reports suggesting his party was negotiating with other members of the Opposition's INDIA bloc for seat-sharing arrangements ahead of the Delhi polls.This is not the first time the AAP leader has dismissed the prospect of a coalition in Delhi.Earlier this month, Kejriwal categorically stated that the party has no intention of forming alliances for the Delhi assembly election as it seeks a third consecutive term in power.His statement follows speculation that Congress and AAP were nearing an agreement for an electoral alliance in Delhi.On Monday, the AAP released its second list of 20 candidates for the Delhi elections, with notable changes. Manish Sisodia will contest from the Jangpura constituency, replacing his previous seat in Patparganj. In his stead, educator Awadh Ojha has been fielded to contest in Patparganj.The list reflects significant shifts, as AAP has dropped 17 sitting MLAs in favour of new candidates. However, three prominent figures-Manish Sisodia, Rakhi Birla, and Deepu Chaudhary-have been re-nominated. Chaudhary had previously contested but lost in the last election.Meanwhile, the Congress, which governed Delhi for 15 consecutive years, has fared poorly in the last two assembly polls, failing to secure a single seat.The Delhi assembly elections are anticipated to take place in early 2025. In the 2020 elections, AAP achieved a landslide victory, winning 62 out of 70 seats, while the Bharatiya Janata Party (BJP) secured eight seats.On 7 December, Delhi Pradesh Congress Committee president Devendra Yadav criticised AAP and Arvind Kejriwal for the "deteriorating" law and order situation in the capital. He called on Kejriwal to demand the resignation of Delhi Chief Minister Atishi, drawing a parallel to the former CM Sheila Dixit during the



Nirbhaya case.Yadav further alleged that women in Delhi are disproportionately affected by rising crime, including gang wars, shootings, murders, rapes, harassment, and snatchings.

# INDIA Bloc To Move Supreme Court, Demands Polls To Be Conducted By Ballot Paper




The Opposition alliance has accused the ruling NDA of manipulating the Haryana and Maharashtra assembly elections. They claim the process was skewed to benefit the government. The INDIA bloc plans to challenge these alleged irregularities in the Supreme Court by Friday, focusing on election procedures and Electronic Voting Machines (EVMs).

Opposition's Allegations

EVMs have been a point of contention between the Opposition INDIA bloc and the NDA. The Opposition has repeatedly accused the BJP of rigging polls to achieve favourable outcomes. After the Haryana and Maharashtra Assembly elections, similar accusations were made by the INDIA bloc.In Haryana, exit polls had predicted a decisive win for the Opposition. However, BJP secured 48 seats in the 90-member Assembly, while Congress managed only 37. This left Congress embarrassed after celebrating prematurely based on exit poll predictions.

Haryana Election Results

The Congress party, which had performed unexpectedly well in Lok Sabha polls, ended up second in Haryana. They accused BJP of corrupting the counting process, alleging EVM tampering to skew results in BJP's favour.

Maharashtra's election results mirrored this scenario. Exit polls suggested a tight race, but Mahayuti returned with a significant majority, winning 235 out of 288 seats. This led to further allegations from the Opposition against NDA.

Maharashtra Election Controversy


Shiv Sena (UBT) leader Sanjay Raut accused the ruling alliance of "stealing seats." He blamed former Chief Justice DY Chandrachud for their defeat and demanded a repoll using ballot papers, asserting that Maha Vikas Aghadi would win if EVMs were discarded.

Former Maharashtra Chief Minister Uddhav Thackeray expressed disbelief at NDA's victory. He questioned how they could win so many seats in just four months and contrasted this with INDIA bloc's performance in Lok Sabha polls.

NDA's Response

The NDA dismissed these allegations, arguing that Opposition raises EVM tampering claims only when they lose but ignore it when they win. The BJP questioned why INDIA bloc didn't challenge EVM legitimacy in Jharkhand or Jammu and Kashmir where they gained power.These ongoing disputes highlight deep divisions over electoral processes in India. As both sides prepare for legal battles, public trust in democratic institutions remains at stake amidst these controversies.

# Excise Policy Cases: SC Relaxes Manish Sisodia's Bail Conditions



The Supreme Court on Wednesday relaxed bail conditions of AAP leader Manish Sisodia which required him to report to the investigating officer twice a week in the corruption and money laundering cases related to the Delhi excise policy.A bench of Justices B R Gavai and K V Viswanathan relaxed the conditions, saying they were not necessary. "The petitioner shall regularly attend the trial," the bench said.The apex court on November 22 agreed to hear Sisodia's pleas and issued notices to the Central Bureau of Investigation (CBI) and the Enforcement Directorate (ED) seeking their responses on the applications.On August 9, the apex court had granted him bail in the corruption and money laundering cases linked to the alleged Delhi excise policy scam, saying long incarceration for 17 months without trial had deprived him of his right to speedy trial.The apex court had imposed conditions, including that he shall report to the investigating officer on every Monday and Thursday between 10 and 11 am.During the hearing on November 22, Singhvi had said the Aam Aadmi Party (AAP) leader had appeared before the investigating officers 60 times.The former Delhi deputy chief minister was arrested by both the CBI and the ED in corruption and money laundering cases linked to the alleged Delhi excise policy scam. He was arrested by the CBI on February 26, 2023 for purported irregularities in the formulation and implementation of the now scrapped Delhi excise policy 2021-22.The following month, the ED arrested him in the money laundering case stemming from the CBI FIR on March 9, 2023. He resigned from the Delhi cabinet on February 28, 2023.

**Sisodia has denied the allegations.**

In its August 9 verdict granting bail to Sisodia in both the cases, the apex court had said it was high time that the trial courts and the high courts should recognise the principle that "bail is rule and jail is exception"."We find that, on account of a long period of incarceration running for around 17 months and the trial even not having been commenced, the appellant (Sisodia) has been deprived of his right to speedy trial," it had said.The top court had directed him to furnish a bail bond of Rs 10 lakh with two sureties of the like amount.It had directed that Sisodia shall surrender his passport with the special court and not make any attempt either to influence the witnesses or to tamper with the evidence.The apex court had set aside the May 21 verdict of the Delhi High Court, which had dismissed Sisodia's pleas seeking bail in both these cases. The ED and the CBI had opposed his bail pleas.


# Supreme Court Flags Misuse Of Cruelty Law In Matrimonial Disputes



The Supreme Court has cautioned against the misuse of the law in marital dispute cases, particularly those filed by women against their husbands and families, stressing that it should not be used as a "tool to unleash personal vendetta."A bench consisting of Justices BV Nagarathna and N Kotiswar Singh made this remark on Tuesday while overturning a cruelty case filed under Section 498(A), which had earlier been upheld by the Telangana High Court.Section 498(A) of the Indian Penal Code, also referred to as Section 86 under the Bharatiya Nyaya Sanhita (BNS), protects married women from cruelty by their husbands or their in-laws. Those found guilty under this law can face imprisonment of three years or more and may be subject to a fine.The case had been filed by the wife after her husband petitioned for the dissolution of their marriage. During the hearing, the Supreme Court noted that simply naming family members in such cases without presenting evidence of their involvement could not form the basis for a criminal prosecution.The court remarked that the introduction of Section 498(A) was intended to prevent cruelty against women by their husbands and their families, with the state stepping in swiftly.However, it observed, "in recent years, as there has been a notable rise in matrimonial disputes across the country, accompanied by growing discord and tension within the institution of marriage, consequently, there has been a growing tendency to misuse provisions like Section 498(A) as a tool for unleashing personal vendetta against the husband and his family by a wife."The Supreme Court further warned that making "vague and generalised" allegations in such cases could "lead to the misuse of legal processes and encourage the use of arm-twisting tactics by a wife and her family."It also highlighted that sometimes Section 498(A) is invoked to coerce the husband into complying with unreasonable demands from the wife."Consequently, this court has, time and again, cautioned against prosecuting the husband and his family in the absence of a clear prima facie case against them," the court added.The court criticised the Telangana High Court for not dismissing the case, stating that it was filed by the wife with the intention of settling personal scores.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM







# పెర్త్‌లో హీరో.. అడిలైడ్‌లో జీరో.. మరి గబ్బాలో గర్జించేనా? కోహ్లీ గణాంకాలు ఎలా ఉన్నాయో తెలుసా?



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో మ్యాచ్ జరగనుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ టీమిండియా ఈ మ్యాచ్‌లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కల చెదిరిపోతుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్ కల సజీవంగా ఉంటుంది. దీనికి తోడు గబ్బా వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. కాబట్టి, గతసారి విజయం సాధించిన స్ఫూర్తితో టీమిండియా బరిలోకి దిగాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ గబ్బా మైదానంలో టీమిండియా బ్యాటింగ్ వెన్నుముకగా మారిన విరాట్ కోహ్లీ ఎలా రాణిస్తాడో చూడాలి.నిజానికి ఆస్ట్రేలియాతో జరిగిన ఈ టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఒక్క ఇన్నింగ్స్‌లో మాత్రమే సెంచరీ సాధించాడు. మిగిలిన మ్యాచ్‌లలో అతని ప్రదర్శన పేలవంగా ఉంది. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ సాధించాడు. మిగిలిన మూడు ఇన్నింగ్స్‌ల్లో కోహ్లీ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. ఇప్పుడు దీనికి తోడు గబ్బా మైదానంలో విరాట్ కోహ్లీ గణాంకాలు టీమిండియాను మరింత ఆందోళనకు గురిచేశాయి. గబ్బా మైదానంలో ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన కోహ్లీ 20 పరుగులు మాత్రమే చేశాడు.

2014లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 19 పరుగులు చేసిన కోహ్లీ.. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. అంటే, ఓవరాల్‌గా ఇప్పటి వరకు గబ్బాలో కోహ్లీ 20 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పుడు చాలాకాలం తర్వాత ఈ మైదానంలో ఆడేందుకు కోహ్లీ సిద్ధమయ్యాడు. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ ఇక్కడ భారీ ఇన్నింగ్స్ ఆడాలనేది అభిమానుల ఆశ.

భారత జట్టు: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (సి), విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (డబ్ల్యు), ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా , రవిచంద్రన్ అశ్విన్, సర్ఫరాజ్ ఖాన్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్.

# ఇదేం బ్యాటింగ్ సామీ.. టీ20ల్లో టెస్ట్ ఇన్నింగ్స్‌తో చెత్త రికార్డ్.. ఏకిపారేస్తోన్న ఫ్యాన్స్..

డర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అనవసరమైన రికార్డు సృష్టించాడు. అతను కూడా 74 పరుగులు చేయడం ఆశ్చర్యకరం.డర్బన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ అనవసరమైన రికార్డు సృష్టించాడు. అతను కూడా 74 పరుగులు చేయడం ఆశ్చర్యకరం.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ హెన్రిక్ క్లాసెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ హెన్రిక్ క్లాసెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది.ఈ లక్ష్యాన్ని ఛేదించిన పాక్ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ బాబర్ అజామ్ (0) వికెట్ గా ఔటయ్యాడు. ఈ ప్రారంభ షాక్‌ను నివారించడానికి, మహ్మద్ రిజ్వాన్ జాగ్రత్తగా బ్యాటింగ్‌కు దిగాడు.ఈ లక్ష్యాన్ని ఛేదించిన పాక్ జట్టుకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ బాబర్ అజామ్ (0) వికెట్ గా ఔటయ్యాడు. ఈ ప్రారంభ షాక్‌ను నివారించడానికి, మహ్మద్ రిజ్వాన్ జాగ్రత్తగా బ్యాటింగ్‌కు దిగాడు.ఈ వార్నింగ్‌తో దక్షిణాఫ్రికా పేసర్ల ప్రాణాంతక దాడికి ఎదురు నిలిచిన రిజ్వాన్.. పరుగులు చేయడం మరచిపోయాడు. ఫలితంగా పవర్ ప్లేలో 19 బంతులు ఎదుర్కొని 15 పరుగులు మాత్రమే చేశారు.ఈ వార్నింగ్‌తో దక్షిణాఫ్రికా పేసర్ల ప్రాణాంతక దాడికి ఎదురు నిలిచిన రిజ్వాన్.. పరుగులు చేయడం మరచిపోయాడు. ఫలితంగా పవర్ ప్లేలో 19 బంతులు ఎదుర్కొని 15 పరుగులు మాత్రమే చేశారు.పవర్ ప్లే తర్వాత మహ్మద్ రిజ్వాన్ మొత్తం పరుగులు చేయండి మర్చిపోయాడు. అంతే కాకుండా శక్తివంచన లేకుండా బ్యాటింగ్ చేస్తూ 50 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో రిజ్వాన్ టీ20 క్రికెట్‌లో చెత్త రికార్డునె నెలకొల్పాడు.పవర్ ప్లే తర్వాత మహ్మద్ రిజ్వాన్ మొత్తం పరుగులు చేయండి మర్చిపోయాడు. అంతే కాకుండా శక్తివంచన లేకుండా బ్యాటింగ్ చేస్తూ 50 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో రిజ్వాన్ టీ20 క్రికెట్‌లో చెత్త రికార్డునె నెలకొల్పాడు.అంటే, 50 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన కెప్టెన్ గా నిలిచాడు. టీ20 మ్యాచ్‌లో రెండుసార్లు 50ం బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మెన్‌గా కూడా అతను అపఖ్యాతి పాలయ్యాడు.అంటే, 50 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసి టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన కెప్టెన్ గా నిలిచాడు. టీ20 మ్యాచ్‌లో రెండుసార్లు 50ం బంతులు ఎదుర్కొని హాఫ్ సెంచరీ సాధించిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మెన్‌గా కూడా అతను అపఖ్యాతి పాలయ్యాడు.గతంలో కెనడాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రిజ్వాన్ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఇప్పుడు మహ్మద్ రిజ్వాన్ మళ్లీ టీ20లో టెస్టు ఆడి భయంకరమైన రికార్డు సృష్టించాడు.గతంలో కెనడాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రిజ్వాన్ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఇప్పుడు మహ్మద్ రిజ్వాన్ మళ్లీ టీ20లో టెస్టు ఆడి భయంకరమైన రికార్డు సృష్టించాడు.ఈ మ్యాచ్‌లో 62 బంతులు ఎదుర్కొన్న రిజ్వాన్ 74 పరుగులతో ఔటయ్యాడు. ఈ నెమ్మదిగా బ్యాటింగ్ చేయడంతో పాక్ జట్టు 20 ఓవర్లలో 172 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్న దక్షిణాఫ్రికా జట్టు 11 పరుగుల తేడాతో

# త్రివిక్రమ్ - బన్నీ.. తగలబెట్టే ప్లాన్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2'తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకునే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 900ం కోట్ల మార్క్ దాటేసింది. ఇక ఆరు రోజుల్లో 1000 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ చాలా ప్రాంతాలలో లాభాల బాటలోకి వచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో అయితే ఈ సినిమాని ఆడియన్స్ పూనకాలు వచ్చినట్లు చూస్తున్నారు.80, 90వ దశకంలో చిరంజీవి, బాలయ్య సినిమాలకి గ్రామీణ ప్రాంతాలలో టికెట్స్ కోసం థియేటర్స్ దగ్గర ఎగబడేవారు. ఇప్పుడు అలాంటి వాతావరణం నార్త్ లో 'పుష్ప 2'కి కనిపిస్తోంది. హిందీలో ఈ చిత్రం రికార్డులు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో కూడా బన్నీ కెరియర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ ఈ సినిమాకి వస్తాయని అనుకుంటున్నారు. ఏపీలో టికెట్ ధరలు కూడా తగ్గించిన నేపథ్యంలో ఆడియన్స్ తాకిడి పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉంటే 'పుష్ప 2'తో అల్లు అర్జున్ కి పాన్ ఇండియా లెవల్ లో టాప్ స్టార్ గా ఇమేజ్ వచ్చేసింది. దీంతో అతని నుంచి నెక్ట్ రాబోయే సినిమాలపైన కూడా హై ఎక్స్ పెక్టేషన్స్ ఉంటాయి. దేశ వ్యాప్తంగా ఆడియన్స్ ని దృష్టిలో ఉంచుకొని ఆయన కథల ఎంపిక ఉండాలి. ఇక బన్నీ నెక్ట్ ప్రాజెక్ట్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయబోతున్నాడు. ఇప్పుడు మాటల మాంత్రికుడికి బన్నీ మాస్ ఇమేజ్ కి రీచ్ అయ్యేలా సినిమాని తెరకెక్కించడం పెద్ద చాలెంజింగ్ టాస్క్ అని చెప్పాలి.ఇప్పటి వరకు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఫ్యామిలీ ఆడియన్స్ కి రీచ్ అయ్యే కథలతోనే ఎక్కువగా మూవీస్ చేశారు. అతని మాటలలతో మ్యాజిక్ చేసి ఎక్కువ సక్సెస్ లు అందుకున్నారు. అలాగే త్రివిక్రమ్ సినిమా అంటే డ్రామా ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు బన్నీతో చేయబోయే సినిమా కోసం ఈ బోర్డర్స్ అన్ని క్రాస్ చేసుకొని త్రివిక్రమ్ శ్రీనివాస్ రావాల్సి ఉంటుంది. ముఖ్యంగా నార్త్ ఇండియన్ ఆడియన్స్ మైండ్ సెట్స్ ని దృష్టిలో ఉంచుకొని కథ ప్రెజెంటేషన్ ఉండాలి.అలాగే యాక్షన్ సీక్వెన్స్ కూడా హైఎండ్ లో నెవ్వర్ బిఫోర్ అనే విధంగా డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటినే నిర్మాత నాగవంశీ అయితే అల్లు అర్జున్ తో త్రివిక్రమ్ చేయబోయే సినిమా గురించి చూచాయగా కొన్ని హింట్స్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై రానటువంటి కథ, వరల్డ్ ని త్రివిక్రమ్ సెట్ చేస్తున్నారని తెలిపారు. రాజమౌళి గారు కూడా టచ్ చేయని స్టోరీతో చాలా గ్రాండ్ స్కేల్ లోనే మూవీ ఉంటుందని అన్నారు.వచ్చే ఏడాది జనవరిలో ప్రోమో ఒకటి రిలీజ్ చేసి మార్చి నుంచి షూటింగ్ స్టార్ట్ చేస్తామని చెప్పారు. చూస్తుంటే బాక్సాఫీస్ ను తగలబెట్టే రేంజ్ లో సౌండ్ చేసే అవకాశం ఉన్నట్లు అనిపిస్తుంది. బన్నీ టార్గెట్ సెట్ చేసుకున్నాడు అంటే బాక్సాఫీస్ దగ్గర బీభత్సం సృష్టించగలడని మరోసారి అర్ధమవుతుంది. ఇక సుకుమార్ ను పాన్ ఇండియా దర్శకుడిగా నిలబెట్టడంలో బన్నీ పాత్ర కూడా ఎక్కువే ఉంది. ఎందుకంటే స్క్రిప్ట్ డిజైనింగ్ నుంచి, మేకింగ్, ప్రమోషన్ ఇలా అన్ని విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటారు. ఇక త్రివిక్రమ్ తో అంతకుమించిన ప్లాన్ ఏదో వేస్తున్నట్లు అర్ధమవుతుంది.

# లోకేష్ బెంజ్ కోసం పవర్ఫుల్ విలన్

కోలీవుడ్ లో స్టార్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం సూపర్ స్టార్ రజినీకాంత్ తో కూలీ మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మరో వైపు లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో రాఘవ లారెన్స్ తో 'బెంజ్' అనే సినిమాని రీసెంట్ గా ఎనౌన్స్ చేశారు. మూవీ ప్రోమో రిలీజ్ చేసి అఫీషియల్ గా ఈ సినిమాని కన్ఫర్మ్ చేశారు.ఈ మూవీకి లోకేష్ కనగరాజ్ కథ అందిస్తున్నారు. బక్కియరాజ్ కన్నన్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. 'రెమో' సినిమాతో ఇతను దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తరువాత కార్తీతో 'సుల్తాన్' మూవీ చేశాడు. ఇప్పుడు లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో 'బెంజ్' మూవీ చేస్తున్నాడు. ప్రియాంక అరుళ్ మోహన్ ఈ చిత్రంలో హీరోయిన్ గా కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ కూడా స్టార్ట్ చేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా ఓ స్టార్ హీరోని రంగంలోకి దించుతున్నారు. సౌత్ లో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న మాధవన్ ని 'బెంజ్' మూవీ కోసం ఫైనల్ చేసారంట. అతనికి క్యారెక్టర్ నచ్చడంతో ఒకే చెప్పారు. ఇప్పటికే మాధవన్ ఓ వైపు డిఫరెంట్ కథలతో హీరోగా మూవీస్ చేస్తూనే మరో వైపు ప్రతినాయకుడిగా కూడా ఇతర హీరోల సినిమాలలో కనిపిస్తున్నారు.తెలుగులో 'సవ్యసాచి' మూవీలో మాధవన్ విలన్ గా చేశాడు. అందులో ఆయన నటనకి విమర్శకుల ప్రశంసలు లభించాయి. రీసెంట్ గా హిందీలో అజయ్ దేవగన్ 'సైతాన్' మూవీలో ప్రతినాయకుడిగా నటించి మెప్పించారు. ఇప్పుడు కోలీవుడ్ లో 'బెంజ్' సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్ర చేయడానికి ఒకే చెప్పేసారు. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కథలలో హీరోలతో సమానంగా విలన్ పాత్రలు కూడా ఉంటాయి. 'విక్రమ్' సినిమాలో సూర్య చేసిన రోలెక్స్ పాత్ర ప్రేక్షకులకి ఎంతగా కనెక్ట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఆ క్యారెక్టర్ బ్యాక్ స్టోరీతో ఒక మూవీ కూడా చేస్తానని లోకేష్ కన్ఫర్మ్ చేశారు. అలాగే 'లియో'లో సంజయ్ దత్, అర్జున్ విలన్స్ గా నటించి మెప్పించారు. 'కూలీ'లో కూడా కూడా స్టార్ హీరోని విలన్ గా చూపించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. రాఘవ లారెన్స్ 'బెంజ్' కోసం మాధవన్ ని తీసుకొచ్చారు. దీంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. లారెన్స్ కెరియర్ లో ఫస్ట్ టైం హైవోల్టేజ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో ఈ మూవీ చేస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితే లారెన్స్ కి మరింత ఇమేజ్ పెరగడం ఖాయం అనుకుంటున్నారు.





# పవర్ స్టార్ ఆట మొదలు పెడుతున్నాడోచ్..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం పూర్తి స్థాయిలో పొలిటికల్ లీడర్ గా తన బాధ్యతల్లో మునిగిపోయాడు. రాజకీయాల్లో తనదైన శైలి చూపించాలని ప్రయత్నిస్తున్నాడు పవన్ కళ్యాణ్. ఇప్పటికే డిప్యూటీ సీఎం గా పవన్ మార్క్ చూపిస్తున్నాడు. ఐతే పవన్ పొలిటికల్ జర్నీ సంతృప్తి కరంగా ఉన్నా ఆయన ఎప్పుడు ముఖానికి మేకప్ వేసుకుని రీల్ యాక్షన్ కి రెడీ అవుతాడా అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తెర మీద కనిపిస్తే చూడాలని ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు.పవన్ కళ్యాణ్ మొదలు పెట్టిన మూడు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. అందులో హరి హర వీరమల్లు సినిమా మొదలై నాలుగేళ్లు దాటేసింది. క్రిష్ వదిలేసిన ఆ ప్రాజెక్ట్ ని జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్నారు. ఐతే మరోపక్క సుజిత్ డైరెక్షన్ లో ఓజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ ఈ కాంబోలో వస్తున్న నెక్ట్ లెవెల్ యాక్షన్ సినిమాగా ఓజీ వస్తుంది. ఈ సినిమా నుంచి జస్ట్ గ్లింప్స్ తోనే అదరగొట్టేలా చేశాడు సుజిత్. సాహో తర్వాత చాలా టైం తీసుకున్నా తీస్తే ఓజీ లాంటి సినిమా తీయాలని ఫిక్స్ అయ్యాడు సుజిత్.అంతేకాదు స్వతహాగా పవర్ స్టార్ ఫ్యాన్ కాబట్టి ఓజీ మీద స్పెషల్ కేర్ తో ఉన్నాడు. ఐతే ఓజీ సినిమాకు సంబంధించి లేటెస్ట్ అప్డేట్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. సినిమా నెక్ట్ షెడ్యూల్ బ్యాంకాక్ లో ఫిక్స్ చేశారట. ఆ విషయాన్నే అనౌన్స్ చేస్తూ రియల్ హీట్ ఇన్ బ్యాంకాక్ అని మేకర్స్ ప్రకటించారు. అందుతున్న సమాచారాన్ని బట్టి బ్యాంకాక్ లో ఓజీ యాక్షన్ ఘట్టాలు షూట్ చేయబోతున్నారు. ఈ సీన్స్ నెవర్ బిఫోర్ అనే రేంజ్ లో సుజిత్ ప్లాన్ చేస్తున్నాడని తెలుస్తుంది. పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం ఈసారి లాంగ్ షెడ్యూల్ తో సినిమా మాక్సిమం పూర్తి చేయాలని ఓజీ టీం చూస్తుంది.ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాను మార్చిలో రిలీజ్ లాక్ చేశారు. పవన్ కళ్యాణ్ సపోర్ట్ చేస్తే మాత్రం ఓజీ ని కూడా సమ్మర్ లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఓజీ సినిమా సుజిత్ మార్క్ యాక్షన్ సీన్స్ తో దుమ్ము దులిపేస్తాడని అంటున్నారు. సాహో సినిమాలో సుజిత్ యాక్షన్ సీన్స్ కు స్పెషల్ అప్లాజ్ వచ్చాయి. ఈ సినిమాలో దానికి మించి ఉండేలా ప్లాన్ చేస్తున్నాడట. ఓజీ టీజర్ తోనే పాన్ ఇండియా లెవెల్ లో బజ్ క్రియేట్ చేసిన సుజిత్ సినిమాను కూడా నేషనల్ లెవెల్ ఆడియన్స్ ఫిదా అయ్యేలా చూస్తున్నాడట. మరి సినిమా రేంజ్ ఏంటన్నది సినిమా వస్తేనే తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM